బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ



దామరచర్ల మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల(బాలికల) ను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సోమవారం అకస్మికంగా సందర్శించినారు. హాస్టల్ లోని డైనిన్ హాల్ సందర్శించి మధ్యాహ్న బోజనాల నాణ్యతను పరిశీలించారు రోజు వారి భోజన పట్టికలోని పదార్థాలు అన్ని సక్రమంగా వస్తున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల,కళాశాల లోని క్లాస్ రూమ్‌లో సందర్శించి విద్యార్థులతో మాట్లాడి క్లాస్ రూమ్‌లలో ఉన్న సదుపాయాలు విద్యార్థుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ నాయక్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ- మిర్యాలగూడ



మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం, గుడ్డు బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మికుల యూనియన్ నాయకులు కరీమున్నీసా, మంగ, సైదమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- 18 వేల కనీస వేతనానికి ఈ బడ్జెట్ లోనే కేటాయించాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆశాల వర్కర్స్‌కు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం నల్లగొండ కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా న ధర్నాను ఉద్దేశించి వీరారెడ్డి మాట్లాడుతూ ఈ బడ్జెట్ సమావేశాల్లోనే పెరుగుతున్న ధరలకనుగుణంగా ఫిక్స్ డ్ వేతనం 18 వేలు కు బడ్జెట్ నిర్ణయించి అమలు చేయాలని కోరారు. గతంలోఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు ఇవ్వాలని, అదేవిధంగా మట్టి ఖర్చులకు 50వేలు చెల్లిస్తూ ప్రభుత్వం సర్కులర్ జారీ చేయాలని పభుత్వాన్ని డిమాండ్ చేశారు.అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో ఎన్నికల విధులు నిర్వహించిన ఆశాలకు డబ్బులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్. లక్ష్మీనారాయణ , ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. మహేశ్వరి,టి. వెంకటమ్మ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న రిజిస్టర్ ను తొందరగా ప్రింట్ చేసి ఆశాలకు అందించాలన్నారు. ఆశాలకు ఏఎన్ఎం, జీఎన్ఎమ్ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, టెన్త్, ఓపెన్ టెన్త్, ఇంటర్ ఓపెన్, ఇంటర్, డిగ్రీ, టెట్, గ్రూప్ 1,2 తదితర ఎగ్జామ్స్ సందర్భంగా ఆశాలకు వేస్తున్న డ్యూటీలకు డబ్బులు చెల్లించాలని కోరారు. ఈనెల 30న జరిగే చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూజిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండం పెల్లి సత్తయ్య, ఏర్పుల యాదయ్య, జిల్లా నాయకులు అద్దంకి నరసింహ,పోలె సత్యనారాయణ, వరికుప్పల ముత్యాలు, ఆశ యూనియన్ నాయకులు రమావత్ కవిత, వసంత, పార్వతమ్మ, అనుష, పద్మ విమల, రమావత్ శైలు, సైదమ్మ సునీత, నిర్మల, విజయ, శైలజ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: ఆరోగ్యశాఖ కమిషనర్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 30న చలో హైదరాబాద్ ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి వెళ్లేందుకు ముందస్తుగా ఆశా వర్కర్లు సోమవారం మండల వైద్యాధికారులకు వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి , కవిత, శకుంతల , మమత , పుష్పమ్మ , లక్ష్మి , ధనలక్ష్మి , కమల , వరలక్ష్మి , ధనమ్మ , పద్మ , ఎస్ లక్ష్మి , జి వసంత, మల్లేశ్వరి , అలివేలు , ఎస్ సుజాత , నిర్మల తదితరులు ఉన్నారు.

అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

- విధుల్లో సమయపాలన తప్పనిసరి
- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



జిల్లా అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. విధులలో సమయపాలన పాటించాలని, పనిలో నాణ్యత ఉండాలని అన్నారు.రెగ్యులర్ పనులతో పాటు,ప్రభుత్వ ప్రాధామ్య పథకాల అమలులో జాప్యం చేయవద్దని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ముందుగా ఆయన జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లా అధికారులు కిందిస్థాయి సిబ్బందికి ఆదర్శంగా ఉండాలని,పనిలో నాణ్యత ఉండేలా చూడాలని,పరిపాలన పట్ల, జిల్లా యంత్రాంగం పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దని, ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. సోమవారం 96 ఫిర్యాదులను ప్రజలు అందజేశారు. ఇందులో రెవెన్యూకు సంబంధించి 53 రాగా ,43 వివిధ అంశాలకు సంబంధించి ఉన్నాయి. కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ , జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

వనమహోత్సవ లక్ష్యాన్ని నెలాఖరులోగా పూర్తి చేయాలి
కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వనమహోత్సవ లక్ష్యాన్ని నెలాఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో కలెక్టర్ సి నారాయణరెడ్డి వివిధ అంశాలపై సమీక్షించారు. ఆయా సంస్థలు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటడంతో పాటు, మంచి మొక్కలు నాటాలని అన్నారు. ఉపాధి హామీ చట్టం కింద ఉద్యాన మొక్కల పెంపకానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో భాగంగా వచ్చిన ఫిర్యాదులన్నింటిని వచ్చే 15 రోజుల్లో నూటికి నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇంకా రుణమాఫీ జమకాని అకౌంట్ల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ టి-ఎస్ ఐపాస్, టీ ప్రైడ్ కింద పరిశ్రమల ఏర్పాటు, సబ్సిడీ పై వాహనాల అనుమతికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అనుమతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిని దళితులకు పంచాలి

- భూములను పరిశీలించిన జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామం 719 సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమి ని తక్షణమే నిరుపేదలైన భూమిలేని దళితులకు పంచాలని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఆ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాల పొలం ఇస్తానని మొండి చేయి చూపిందన్నారు. ఈ ప్రభుత్వమైన భూమి లేని దళితులకు ఎటువంటి ఇబ్బందులు సృష్టించకుండా తడకమళ్ల గ్రామం 719 సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూములను పంచాలని కోరారు. లేకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భూములను పేదలకు పంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, శాఖ కార్యదర్శి జిల్లా నగేష్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, సుధాకర్,మచ్చ వెంకన్న, జిల్లా సైదులు, మచ్చ మైసయ్య, బొజ్జ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి

- కల్యాణ లక్ష్మీ పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా
- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



కల్యాణ లక్ష్మీ పథకం పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం పట్టణంలోని ఐశ్వర్య సాయి మందిరం కల్యాణ మండపంలో 67 మందికి కల్యాణ లక్ష్మీ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. త్వరలో నియోజకవర్గంలోని నార్కట్‌పల్లి బస్సుడిపోను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. పట్టణంలోని పేద విద్యార్థులకు ఫీజుల భారం లేకుండా నర్సరీ నుండి డిగ్రీ వరకు నాణ్యమైన విద్యను అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని, డిగ్రీ కళాశాల పక్కా భవన నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, తహసీల్దార్ ఎండి జమీరుద్దీన్, కౌన్సిలర్లు గాజుల సుకన్య, కందాల భిక్షం రెడ్డి, బానోతు వెంకన్న, చెవుగోని రజిత, యాసారపు లక్ష్మి, చెవుగోని రాములమ్మ సైదులు, మాజీ ప్రజా ప్రతినిధులు దాసరి వీరా అర్జున్ రెడ్డి, వలిశెట్టి స్వప్న, నకిరే కంటి ఏసు పాదం పన్నాల రాఘవరెడ్డి, గాదగోని కొండయ్య పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసాగా నిలుస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్ ఎన్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 72 మందికి దాదాపు72లక్షల విలువ గల కల్యాణ లక్ష్మీ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, తహశీల్దార్ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల దేవదాసు,దుబ్బాక అమరేందర్ రెడ్డి, గుడిపాటి లక్ష్మీ నరసింహ, జడల చిన్న మల్లయ్య యాదవ్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య , కోనేటి కృష్ణ , రేముడాల లింగస్వామి ,తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్ పల్లి : నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన గున్ రెడ్డి లింగారెడ్డి అనురాధ మనుమడు శ్రేయాన్ జన్మదిన వేడుకలో సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తయ్య , బండ సాగర్ రెడ్డి , లారీ అసోసియేష న్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, జేరిపోతుల భరత్ గౌడ్, పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ను దొంగలించిన ముఠా అరెస్ట్

- రూ.2లక్షలా40 వేల నగదు, ట్రాక్టర్, కారును,కారులో డీజిల్ క్యాన్, పోన్లు స్వాధీనం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఈ నెల 9న మండలంలోని ఎనుగులదోరి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను దొంగలించిన ముఠాను అరెస్టు చేసినట్టు ఎస్పీ శరత్‌చంద్రపవార్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. భువనగిరి జిల్లా కు చెందిన ఇద్దరు, నల్గొండ జిల్లాకు చెందిన ఒక్కరు ఈ ముగ్గురు కలిసి నార్కట్ పల్లి మండలానికి చెందిన ఏనుగులదొరి గ్రామం లో గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్ నెం:టీ ఎస్ 05 యూ ఈ 1157, ట్రాలి నెం:టీ ఎస్ 05యు ఈ 4801 ని దొంగతనం చేశారు. వీరిలో పల్లెర్ల మహేశ్,కదరి వెంకటేష్, పల్లెర్ల కరుణాకర్ ట్రాక్టర్లను అమ్మి జల్సా చేయొచ్చనే భావనతో నార్కెట్ పల్లి మండలంలోని పలు గ్రామాల్లో రెక్కి చేశారు. ఏనుగులదొరి గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్‌కి ఎటువంటి కాపలాలేకపోవడం తో తన స్నేహిడు అయిన కదరి వెంకటేష్ కి , తన అన్న కొడుకు అయిన పల్లెర్ల కరుణాకర్ కి చెప్పడం తో వారు ముగ్గురు కలిసి గ్రామానికి వచ్చి పరిశీలించారు. ఈ నెల 9 గ్రామానికి వచ్చి ట్రాక్టర్, ట్ర్యాలీ మహేశ్ కారులో ముగ్గురు వచి ట్రాక్టర్‌ను దొంగతనం చేశారు. ముగ్గురు కలిసి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో డీజిల్ పోయించుకొని ట్రాక్టర్ లో పోసుకొని, గోపలాయపల్లి గ్రామ శివారులో ఉన్న కంపచెట్లల్లో ట్రాక్టర్‌ను దాచి పెట్టారు. ట్రాక్టర్ పై రాసి ఉన్న గ్రామపంచాయతీ ఏనుగులదోరి అనేదాన్ని వెంట తెచ్చుకున్న బ్లూ , ఎల్లో కలర్ లని ట్రాలీకి వేసి ఎవరు గుర్తుపట్టకుండా చేశారు. కొనేవాళ్లు దొరికిన తర్వాత, దర కుదిరిన తర్వాత ట్రాక్టర్‌ను తీసుకువెళ్లి అమ్ముదామనుకొని ముగ్గురం కలిసి మహేశ్ కారులో బోడుప్పల్ కు వెళ్లారు. సోమవారం తిరిగి వస్తుండగా ఉదయం 6 గంటల సమయంలో నార్కట్ పల్లిలోని మునుగోడు ఫ్లైఓవర్ వద్ద పోలీసులు వారిని అనుమానంతో పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.2,40,000 వేల నగదు, ట్రాక్టర్, కారును, పెద్ద డీజిల్ క్యాన్, మోటో స్మార్ట్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చేధించుటలో ప్రతిభ కనబరిచిన డీఎస్పీ కె.శివరాం రెడ్డి, సీఐ ఏఎన్ నాగరాజు, ఎస్ఐ ఎన్. అంతి రెడ్డి, సిబ్బంది కానిస్టేబుల్ గిరి బాబు శ్రీను, హోంగార్డ్ రమేశ్ లను ఎస్పీ అభినందించారు.

అధ్యయన యాత్రలను జయప్రదం చేయండి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలో విస్తృతంగా సంక్షేమ హాస్టల్స్ అధ్యయన యాత్రలు నిర్వహిస్తున్నట్లు వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని ఎస్సీ హాస్టల్లో అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను రూ.1500 నుండి రూ.2500 లకు పెంచాలని, విద్యార్థుల ప్యాకెట్ మనీ రూ.వెయ్యి ఇవ్వాలని, మెనూ సక్రమంగా అమలు చేసి విద్యార్థులకు పోషకాహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో మంచినీటి సౌకర్యం లేదని నల్ల నీళ్లు తాగుతున్నారన్నారు. అదనపు గదులను నిర్మించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు కావలసిన స్నానాలకు గదులను ఏర్పాటు చేయాలని కోరారు. సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారులు మూడు నెలలకోసారి తనిఖీ చేయాలని స్థానిక సమస్యలన్నీటిని పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపుదలకు తక్షణమే బడ్జెట్ కేటా యించాలన్నారు. అనంతరం పదిమందితో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీందర్, బొట్టు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



మురుగునీరు నిల్వ ఉంటే ఉపేక్షించను

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ముందుగా మురుగు నీటి నిలువ లేకుండా చూడాలని మనుగుడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. సోమవారం మునుగోడు పట్టణంలోని పలు వీధుల్లో మురుగునీరు నిల్వ ఉన్న డ్రెయినేజీలను పరిశీలించారు . చుక్క వర్షం వచ్చినా నీరు నిల్వ ఉండకుండా కిందికి వెళ్లే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గృహ సముదాయాల మధ్య కాలి ప్లాట్లలో నీరు చేరడంతో పందులకు, దోమలకు నిలయంగా మారడంతో ప్లాట్ యజమానికి వెంటనే నీటి నిలువ లేకుండా చేయాలని అధికారులకు సూచించారు. స్థానిక నాయకులతో కలిసి పలు వీధుల్లో తిరుగుతూ డ్రైనేజీలను పరిశీలించి మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు , ఎంపీడీవో పుష్ప , మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి , యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు పాల్వాయి జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్ , నాయకులు జిట్టగోని సైదులు , కాటం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ -దేవరకొండ



పట్టణ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ అన్నారు.సోమవారం మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహా అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశం లో ఆయన మాట్లాడారు . ప్రస్తుతం ఈదురు గాలుల వల్ల కరెంటు తీగలపై చెట్లు పడకుండా ముందస్తుగానే చెట్లను తొలగించాలని అధికారులకు సూచించారు. రూ. 50 కోట్లతో కోదండాపురం పంపు హౌస్ నుండి దేవరకొండ పట్టణానికి ప్రత్యేక పైపు లైన్ ద్వారా మిషన్ భగీరథ నీటి సరఫరా చేసేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ కు ఓపెన్ ఆక్షన్ ద్వారా టెండర్ , పట్టణం లోని ఇంటర్నల్ రోడ్ లకు రూ. 10 లక్షలతో మైంటెనెన్సు కు ,చికెన్ అండ్ మటన్ వేస్ట్ డిస్పోసల్ యాక్షన్ కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అనంతరం ఇటీవల బదిలీ అయిన మున్సిపల్ మేనేజర్ స్రవంతి తోపాటు ఉద్యోగులు నరేష్ ,రమేష్, జాఫర్ అలీ, నాగరాజులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి: ఎమ్మెల్యే

పెద్దఅడిశర్లపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం బ్యాంక్ ఆవరణలో నిర్మించిన గోదాంను, అజ్మాపురం గ్రామపంచాయతీలో దాతల సహకారంతో నిర్మించిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం అధ్వర్యంలో అందించే ఎరువులను, విత్తనాలను, దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పుస్తక భాండాగార ఎర్పాటు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ తేర మణిపాల్ రెడ్డి,డీసీఈఓ ఆర్ కిరణ్ కుమార్, మల్లేపల్లి బ్యాహ మేనేజర్ రజిని, సీఈవో వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరబోయిన యల్లయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్ రెడ్డి, మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణ రెడ్డి, పీఏసీ ఎస్ డైరెక్టర్లు, మాజీ సింగిల్ విండో చైర్మెన్లు, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ పనులను నిలుపుదల చేయాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్ రెడ్డి నాగిరెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



పెద్దవూర మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ ను వెంటనే నిలుపుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్ రెడ్డి నాగిరెడ్డి, పిఎసిఎస్ పెద్దవూర చైర్మెన్ గుంటక వెంకట్ రెడ్డిడిమాండ్ చేశారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం కాకుండా నాలుగు లైన్ల రహదారి నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతూ సోమవారం కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎచ్ 167 జడ్చర్ల కోదాడ జాతీయ రహదారి పెద్దవూర గ్రామం మండల కేంద్రంలో ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించడం వల్ల ప్రజలకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. కేవలం కాంట్రాక్టర్ల లబ్ది కోసమే బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు.రహదారుల వెంట పుట్ పాత్ లు లేకుండా ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తూ వంతెనను వేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, జిల్లా కలెక్టర్, మిర్యాలగూడ ఆర్డీవో, పెద్దవూర తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణాన్ని ఆపివేయాలని, నాలుగు లైన్ల రహదారిని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోలిగొర్ల శివ, కాటేపల్లి వెంకటేశ్వర్లు, బోయ కొండారెడ్డి, కత్తి విజయ్ రెడ్డి, గుంటి గొర్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

అనుమతుల్లేకుండా ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ రామ్మూర్తి అన్నారు. సోమవారం పట్టణంలోని జేబీ కాలనీలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సమాచారం అందడంతో ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. యజమాని రమావత్ లాలు పై కేసు నమోదు చేశారు. స్టేషన్ తీసుకువచ్చి విచారణ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా ట్రాక్టర్ నిర్వాహకులు ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



ప్రజావాణిలో10 దరఖాస్తులు

నవతెలంగాణ- చిట్యాల టౌన్

చిట్యాల పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమము నిర్వహించడం జరిగినది. అందులో అన్నీ శాఖల అధికారులు పాల్గొనడం జరిగినది. అన్నీ శాఖలకు సంబంధించి మొత్తం 10 దరఖాస్తులు వచ్చినవి.అందులో పురపాలక సంఘం దరఖాస్తులు 2, రెవెన్యూ 7,ఆర్.టీ.సి కి సంబంధించి 1అన్నీ దరఖాస్తులు వెంటనే ఆన్లైన్లో నమోదు చేయడం జరిగినది అని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్పీ విజయలక్ష్మి, ఎంపీఓ లక్ష్మీనారాయణ మున్సిపల్ అధికారి సుమన్ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటిని కూల్చిన మున్సిపల్ అధికారులు

- ఆందోళనకు దిగిన సుందర్ నగర్ వాసులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలో రోడ్ల, నాలాల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు తొలగించే కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అధికారులుసుందర్ నగర్ లో నిరుపేద కార్మికుడు దండగాల రంగయ్య చిన్న ఇల్లును కూల్చివేశారు. దీంతో సుందర్ నగర్ వాసులు సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. మున్సిపల్ కమిషనర్ చాంబర్లోకి చైర్మెన్‌తిరునగరు భార్గవ్, మాజీ కౌన్సిలర్ పెద్ది శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ దేవకమ్మ అయోధ్యతో కలిసి సుందర్ నగర్ వాసులు కమిషనర్ ఎండీ. యూసుఫ్‌ను న్యాయం చేయాలని కోరారు. సమయం ఇవ్వకుండా, ఇంట్లో సామాను ఉన్న కూల్చారని పేద కుటుంబాన్ని రోడ్డున పడేశారని ఆరోపించారు. రాత్రంతా వర్షంలోనే కుటుంబం ఉందని ఆరోపించారు. కౌన్సిల్ అనుమతి లేకుండా ఎలా కూల్చారని కమిషనర్ ను చైర్మెన్ గట్టిగా తీవ్ర స్వరంతో నిలదీశారు. సుమారు అరగంట ఛాంబర్ లో కమిషనర్ ను ఘెరావ్ చేశారు. తర్వాత చైర్మెన్ భార్గవ్ తో కలిసి కమిషనర్ కూల్చిన ఇంటిని పరిశీలించారు. సుమారు 50వేల రూపాయల నష్టం జరిగిందని సుందర్ నగర్ వాసులు కోరగా భార్గవ్ రూ.10 వేలు అందజేశారు. ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇవ్వడంతో సుందర్ నగర్ వాసులు ఆందోళన విరమించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

మండల కేంద్రములోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి హాజరై 87 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి పథకాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో దూరదృష్టితో ఆడపడుచులను దృష్టిలో ఉంచుకొని ప్రవేశపెట్టారన్నారు. అంతే కాకుండా ఆ చెక్కులు కూడా ఆడపడుచుల పేరు మీద ఇవ్వడం చాలా సంతోషించదగ్గ పరిణామం అన్నారు. ఈ నగదు ఆడపిల్లల పెళ్ళి ఖర్చులకు చేదోడుగా ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవరావు, ఎంపిడిఓ హసీం, ఎమ్మార్వో వినోద్‌కుమార్, ఆర్ఐ రమేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

దాశరథి రచనలతో ప్రజల్లో చైతన్యం

నవతెలంగాణ-తుంగతుర్తి



పాతికేళ్ల వయస్సుకే పదునైన రచనలతో, ప్రజల్లో చైతన్యం, సాహితీ రంగంలో చెరగని ముద్ర సాధించిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దాశరథి జయంతి వేడుకల సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నిజాం పాలకుల చేతిలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు కోల్పోయి, జీవచ్ఛవాల్లా బ్రతుకుతున్న తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చి నిజాం పాలనపై అక్షర శరాలు సంధించి ధిక్కార స్వరం వినిపించిన ఉద్యమ వైతాళికుడు దాశరథి కృష్ణమాచార్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, బొంకూరి శ్యామ్, లకావత్ యాకు నాయక్, తడకమల్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, గుణగంటి సంతోష్, గోపగాని వెంకన్న, వెంకటేష్, సాయికిరణ్ పాల్గొన్నారు.

కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యతాలోపం

- సాగర్ ఎడమకాల్వ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగం
- కాలువ చివరి భూములకు నీరందని పరిస్థితి
- పట్టించుకోని ఎన్ఎస్పీ అధికారులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టు చివరి భూముల పంట పొలాలకు సక్రమంగా నీరు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించడంతో ప్రజాధనం దుర్వినియోగమే తప్ప ఆశించిన లక్ష్యం నెరవేరే పరిస్థితి కనపడటం లేదు. సాగర్ ఎడమ కాలువ పరిధిలోని 13వ బ్లాక్ పరిధిలో ముత్యాల బ్రాంచ్ జాన్ పహాడ్ బ్రాంచ్ కాలవ లైనింగ్ పనులను 16 కోట్లతో చేపట్టారు. ఈ పనుల్లో పూర్తిగా నాణ్యత ప్రమాణాలు లోపించటం వల్ల ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరటం లేదు. తిరిగి యథావిధిగా కాలువ చివరి భూములకు నీరు అందే పరిస్థితి కనపడటం లేదు. కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా చేసిన పనులు ఎంతో కాలం నిలబడవు కాలువలో పూర్తి సామర్థ్యంతో నీటని వదిలినప్పుడు కాలువ అడుగుభాగం పనులే కాకుండా కాలువ ఇరువైపుల చేసిన పనులు కూడా కొట్టుకపోయి ప్రమాదం ఉంది. గతంలో కాలువ పనులు నాణ్యతతో లేకపోవడంతో చేసిన సంవత్సర కాలంలోనే కొట్టుకపోయిన సందర్భాలు ఉన్నాయి. ఈ విషయాలు ఎన్ఎస్పీ అధికారులు కూడా తెలుసు. వాటిని అనుభవంగా తీసుకొని కాలువ లైనింగ్ పనులను పరిశీలించి తగిన జాగ్రత్తలతో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులు చేపట్టాలని ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్కు సలహాలు సూచనలు ఇవ్వాల్సిన అధికారులు జాడ పత్తా లేకుండా పోయారు. అధికారులు కాంట్రాక్టర్లతో కలిసి పోవడం వల్ల వాళ్ళు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడటం వల్ల కాంట్రాక్టర్ తన ఇష్టం వచ్చిన రీతిగా పనులు చేసుకుంటూ పోతున్నాడని విమర్శలు బలంగా ఉన్నాయి. కాలువ నిర్మాణ



పనులను పరిశీలించి సరియైన నాణ్యత ప్రమాణాలతో జరుగుతున్నాయా ? లేవా అని నిర్మాణ పనుల నమూనలను సేకరించి ల్యాబ్‌లో పరిశీలించి తగు సూచనలు చేయాల్సిన అధికారులు మాత్రం తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కాలువ పనులు సక్రమంగా జరగడం లేదని రైతులు పలు ప్రజా సంఘాలు నాయకులు పలువురు అధికారుల దృష్టికి తీసుకు వస్తున్నప్పటికీ వారు మాత్రం మొద్దు నిద్ర వేయడం లేదు. కాలువల పనలను పరిశీలించడం లేదు. కాలువ నిర్మాణ పనుల్లో ఇసుక కంకర సిమెంట్ వాడాల్సి ఉండగా ఇసుక బదులు స్టోన్ క్రషర్ మిల్లుల వద్ద చౌకగా దొరికే పొడిని వాడుతున్నారని విమర్శలు ఉన్నాయి. కాల్వ కట్టల పైన ఇరువైపుల వాడాల్సిన మట్టిని కూడా కాలువల నుండే తీసి పైన పోస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కాలువ లోపలి భాగంలో ఇరువైపులా ఉన్న కరగట్టలు ఏటవాలుగా ఉంటేనే కాల్వ ప్రవాహానికి తట్టుకుంటాయి. ఆ విధంగా కాకుండా కరకట్టల మట్టి తీయడంతో అవి నిలువుగా వచ్చి నీటి ప్రవాహానికి త్వరగా కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. ఆ విధంగా కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల మీద ఉంది కాలువ పనులను త్వరగా ముగించాలని గుత్తేదారు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కాకుండా తమకి ఇష్టం వచ్చిన రీతిలో కాలువ పనులు చేసుకుంటూ నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని పలువురు ఆరోపిస్తున్నప్పటికీ ఆ దిశగా అధికారులు విచారణ చేయడం లేదు. దీనివలన కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగమే తప్ప కాలువలు బాగుపడటం గాని చివరి భూములకు నీరు అందటం గాని రైతుల ప్రయోజనాలు నెరవేరడం కూడా జరగవని తెలుస్తోంది. ఇప్పటికైనా ఎన్ఎస్పి అధికారులు కాలువ నిర్మాణ పనులపై వస్తున్న పలు రకాల ఆరోపణలపై విచారణ జరిపి నిర్దేశించిన ప్రకారం కాలువ పనులు పూర్తి చేసి రైతులకు ప్రయోజనం కలిగేలా చూడాలి. ఎన్ఎస్పి ఉన్నత అధికారులు కాలువ నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు లేనట్లయితే అందుకు బాధ్యులైన అధికారులపై చర్య తీసుకోవాలి అదేవిధంగా కాంట్రాక్టర్‌ను మార్చాలి లేనట్లయితే నిధుల దుర్వినియోగమే తప్ప ఆశించిన ప్రయోజనం నెరవేరదు.



ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి చెరుకు యాకలక్ష్మి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఆశా వర్కర్లు గ్రామాలలో ప్రతి 1,000 మంది జనాభాలో ఒకరుగా పనిచేస్తూ వారి ఆరోగ్య క్షేమాలను చూస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి చెరుకు యాకలక్ష్మి అన్నారు. సోమవారం ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారి ఆరోగ్యాలను కాపాడే ఆశా వర్కర్లను ప్రభుత్వం వారి సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రతి ఒక్క ఆశ వర్కర్‌కి పిపిసి సౌకర్యం లేదు ఆరోగ్యానికి సంబంధించి హెల్త్ కార్డు కూడా లేదన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి వాళ్లకు యూనిఫామ్స్ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆశ వర్కర్ల ఎగ్జామ్స్ పెట్టాలని నిర్ణయించడం సరైన పద్ధతి కాదన్నారు. గత 20 సంవత్సరాలుగా ఆశా వర్కర్లుగా పనిచేస్తున్న వారిపై ఈ ఎగ్జామ్స్ పేరుతో తొలగించాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. వారికి మట్టి ఖర్చులకు రూ. 50,000 ఇస్తానన్న ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఆశా వర్కర్ చనిపోయిన ఒక్క రూపాయి కూడా ఇవ్వనటువంటి పరిస్థితి ఉన్నది వారికి ఆరోగ్య భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని వారికి పెన్షన్ సౌకర్యం ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే వారిపై పై అధికారుల ఒత్తిడీలు తగ్గించి పని భారం తగ్గించాలని అన్నారు. అనంతరం 24 డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌కి అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆశా వర్కర్లు కవిత, హుస్సేన్, పద్మా తులసి, రాధా, నాగమణి ,సంధ్య విజయ, లింగమ్మ, వాణి, ముత్యాల, రాణి, కనకమ్మ, వాణి, పద్మ, పద్మశ్రీ, రమణ, లింగమ్మ పాల్గొన్నారు.



పార్టీకి విధేయుడు అంజద్ అలీ

- మాజీమంత్రి దామోదర్ రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట

ఎన్ని అవరోధాలు అడ్డంకులు వచ్చిన వాటిని తట్టుకొని కాంగ్రెస్ పార్టీకి అంజాద్ అలీ విదేయుడుగా ఉన్నాడని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక పార్టీ ఆఫీస్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకలో ఆయన కేక్ కట్ చేయించి అంజాద్ ఆలీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంజాద్ అలీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకుని నిండునూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల వేణారెడ్డి, కౌన్సిలర్లు కక్కిరేణి శ్రీనివాస్, బైరు శైలేందర్ గౌడ్, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, బాలు గౌడ్, శనగాని రాంబాబు గౌడ్, రెబల్ శ్రీను, మల్లేష్ గౌడ్, రాంబాబు, మాణిక్యం, సాయినేత తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా పథకానికి దరఖాస్తులు

నవతెలంగాణ-తిరుమలగిరి

వ్యవసాయ శాఖ 7వ విడత రైతు బీమా పథకానికి కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులు, పట్టా పుస్తకం వచ్చి ఇంతకుముందు దరఖాస్తు చేసుకొని రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ ధరఖాస్తుకు చివరి తేదీ ఈ నెల30 అని తెలిపారు. ఇంతకుముందు రైతు భీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా లేదా మీ నామినీని మార్చలనుకున్న మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించగలరని, మార్పులకు చివరి తేదీ 30జులై 2024 అని తెలిపారు.

ఆగస్టు 9న ఢిల్లీలో మాదిగల మహా ధర్నా

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా బాబూమాదిగ

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎస్సీ వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఆగస్టు 9న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నాకు మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా బాబు మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని హరిజనవాడలో స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఢిల్లీలో రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆగస్టు 9న జరిగే ధర్నాకు మాదిగ, మాదిగ ఉపకలాలు అధిక సంఖ్యలో తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం,పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ,మండల అధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, బోలె పోగు స్వామి,పిడమర్తి బాబురావు,బొల్లె పోగు కాశి,పాముల శ్రీను,అనిల్,కుడుముల రాము, బచ్చలకురి.యాకోబ్ మనోజ్,కందుకూరి. రమేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు వీడ్కోలు

నవతెలంగాణ-సూర్యాపేట

పురపాలక సంఘములో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళుతున్న ఉద్యోగులకు సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది వీడ్కోలు పలికిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడారు. ఉద్యోగి అన్న ప్పుడు బదిలీలు,రిటైర్డ్‌మెంట్ సహజమని పేర్కొన్నారు. బదిలీ పై వెళుతున్న వారు సూర్యాపేట మున్సిపాల్టీ లో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చారన్నారు. బదిలీ పై వెళ్లిన వారిలో.. మున్సిపల్ రెవిన్యూ అధికారి జానేశ్వరి, సీనియర్ అకౌంటెంట్ గజ్జి శ్రవణ్ కుమార్ లు మిర్యాల గూడెం మున్సిపాల్టీకి బదిలీ అయ్యారు. అదేవిధంగా సీనియర్ అసిస్టెంట్ గడుసు శివ రామ్ రెడ్డి భువనగిరి మున్సిపాల్టీకి, సీనియర్ అసిస్టెంట్ సక్కుబాయి,సంగు మాధవి, జూనియర్ అసిస్టెంట్ యమ్.డీ.గౌసుద్దీన్, సారగండ్ల శ్రీనివాస్, కె.లలిత, బిల్ కలెక్టర్ శాంతమ్మ అటెండర్లు పిడమర్తి ప్రసాద్, వసంత కోదాడ మున్సిపాల్టీకి ,జూనియర్ అసిస్టెంట్ అజీముద్దీన్ తిరుమల గిరి మున్సిపాల్టీకి బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో డీఈ సత్యారావు, ఏఈ సుమంత్, ఎస్-ఎస్ఆర్ ప్రసాద్, ప్రభుకుమార్, మనోజ్, సతీష్ పాల్గొన్నారు.

బాపూజీ మృతి బాధాకరం

- మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ- పెద్ద అడిశర్లపల్లి

మండలంలోని బాలాజీ నగర్ తండాకు చెందిన వెంకటేశ్వర స్వామి దేవాలయ పూజారి మేగావత్ జాన్య నాయక్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం బాలాజీ నగర్ తండాలో జాన్య నాయక్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాణాల కుంట తండాకు చెందిన సుధాకర్ నాయక్ ను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు యెల్గూరి వల్లపు రెడ్డి, మదా సుధాకర్ గౌడ్, బొడ్డుపల్లి మహేందర్, కర్నాటి రవికుమార్, కృష్ణా రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ ఉన్నారు.

ప్రతి అడుగూ ప్రజా సమస్యల పరిష్కారానికే

- మార్నింగ్ వాక్‌లో మాజీమంత్రి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



నా ప్రతి అడుగు పదేండ్లుగా పరిష్కారం కానీ ప్రజా సమస్యల పరిష్కారం కోసమేనని మాజీ మంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా సోమవారం ఉదయం పట్టణంలోని 20, 21, 36 వార్డుల్లోని పుల్లారెడ్డి చెరువు బ్రిడ్జ్ పరిశీలించి అక్కడికి నుండి 7, 22వ వార్డుల్లో రాజీవ్ నగర్ ప్రాంతాలలో పర్యటించి ట్రీట్మెంట్ ప్లాంటును పరిశీలించిన అనంతరం ఆయన ప్రజా సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించి మాట్లాడారు. పదేండ్ల పాలనలో శివారు ప్రాంతాలు వెనుక పడ్డాయని ఇక్కడ ప్రజలు సమస్యలపై వినతి పత్రాలు సమర్పించినా స్పందించలేదన్నారు. రెండు నెలలపాటు సూర్యాపేట మున్సిపాలిటీపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం కానీ ప్రతి సమస్యను పరిష్కరిస్తానన్నారు. శివారు ప్రాంతమైన మందుల వాడలోని ప్రజలకు పారిశుధ్య సమస్య లేకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే 22వ వార్డులో 11 కేవీ వైర్లు ప్రమాదకరంగా ఇండ్లపై నుంచి వెళుతున్నాయని గతంలో ఈ సమస్యను చెప్పినప్పటికీ పరిష్కరించలేదని ఆ ప్రాంత వాసులు ఆయన దృష్టికి తీసుకుని రాగ వెంటనే అక్కడికక్కడే విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, ఈఈ ప్రసాద్, మూసి డీఈ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు శైలేందర్, బాలు గౌడ్, రాజేందర్, యాదగిరి, శ్రీను, రాంబాబుగౌడ్, చంటిబాబు, శ్రీనివాస్, సిద్దిక్, ఖమ్రుద్దిన్, సైదులు, మాణిక్యం పాల్గొన్నారు.



ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేచించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులకు సూచించారు. ప్రజాపాలనకి సంబందించిన గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలకి సంబందించిన దరఖాస్తులలో మార్పులు చేర్పులపై వెంటనే పూర్తి చేయాలని జడ్పీ సిఈఓకి సూచించారు. అలాగే మండలాలో ప్రత్యేక అధికారులు నిరంతరం హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, పిహెచ్‌సిలు పర్యవేక్షించి గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ రుణమాఫిపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా స్థాయి అధికారులు బదిలీలపై వెళ్లిన అధికారులను వెంటనే విడుదల చేయాలని జిల్లా అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను శాఖల వారిగా చదివి వినిపించారు.ప్రజావాణి వచ్చిన ఫిర్యాదులు భూ సమస్య లపై 38 దరఖాస్తులు, డిఆర్‌డిఓ 12, డియంహెచ్ ఓ 8, ఇతర శాఖలకు సంబంధించి 22, మొత్తం 80 దరఖాస్తు లు అందాయని సంబంధిత శాఖలకు తదుపరి చర్యలకై పంపించటం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సిఈఓ అప్పారావు,డి ఆర్ డి ఓ మధు సూదన్ రాజు, డిఈఓ ఆశోక్, డిడబ్ల్యూఓ వెంకటరమణ,సంక్షేమ అధికారులు శంకర్, లత, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఏడుగురిపై కేసు నమోదు



- 1.080 కిలోల గంజాయి స్వాధీనం: డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ కోదాడరూరల్

గంజాయి విక్రయిస్తున్న ఏడుగురుపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి సుమారు కిలో 80 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ శ్రీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం డీఎస్పీ కార్యాలయంలో చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. పెన్పహాడ్ మండలం మాసారం గ్రామానికి చెందిన పేరం శ్రీకాంత్, చిలుకూరు మండలం బేతవులు గ్రామానికి చెందిన బత్తిని వెంకటేశ్వర్లు, గుండు రాజేష్, కొలిమి శివ, ఐదుగురు స్నేహితులు గంజాయికి అలవాటు పడినారు. గంజాయి కావాలనే ఉద్దేశంతో చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన గుండు గోపి, పెన్ పహాడ్ మండలం మాసారం గ్రామానికి చెందిన బొమ్మ కంటి గోపిలు ఇద్దరూ కలిసి ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులోని ఒరిస్సాలోని ఒక గ్రామంలో బాప అనే వ్యక్తి వద్ద నుండి గంజాయిని రెండువేల రూపాయలకు కొనుగోలు చేసి తీసుకువచ్చి వారు త్రాగడానికి సరిపడా ఉంచుకొని, మిగతాది గంజాయి తాగే వారికి ఎక్కువ ధరకు విక్రయిస్తూ లాభం పొందుతున్నారు. జూన్ 29న సుమారు రెండున్నర కిలోల గంజాయిని కొనుక్కొచ్చారు. దానిలో ఒక కిలో గంజాయిని బొమ్మ కంటి గోపి తీసుకుపోగా, మిగిలిన దానిని గోపి ఇంట్లో దాచి కొంత అతను తాగుటకు ఉపయోగించినాడు. మిగిలిన సుమారు 1.080 కిలోల గంజాయిని అమ్ముతానని గుండు రాజేష్, బత్తిని వెంకటేష్, కొలిమి శివ, పేరం శ్రీకాంత్ లకు ఫోన్ చేసి చెప్పగా సోమవారం ఉదయం అందరూ కలిసి 12:50 గంటలకు గుండు గోపి ఇంటికి వద్దకు వెళ్లగా నమ్మదగిన సమాచారంతో చిలుకూరు పోలీస్‌లు మాటువేసి ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్టు చేసి కోర్టుకు పంపానున్నట్లు తెలిపారు. బొమ్మ కంటి గోపీలు పరారీలో ఉన్నారు. ఒరిస్సాలో ఉన్న పాపతో కలిపి ఏడుగురిపై కేసు నమోదు చేశారు. గంజాయి విలువ సుమారు 20,600 వరకు ఉంటుంది అన్నారు. ఈ సమావేశంలో సీఐ రజిత రెడ్డి, చిలుకూరు ఎస్సై రాంబాబు, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు వీరస్వామి నగేష్ తిరపయ్యలు పాల్గొన్నారు.

రుణమాఫీ ఒక పెద్ద జోక్

- కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



రుణమాఫీ ఒక జోక్‌లా కనిపిస్తుందని, మాఫీ వివరాలపై ఇంతవరకు స్పష్టతలేక అన్నదాతలు ఆందోళన పడుతున్నారని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. రుణ మాఫీపై వివరాలు అడిగితే అధికారులు గందరగోళానికి గురైతున్నారని మండిపడ్డారు. వ్యవసాయం, సాగునీరు పై సీఎం సహా ఎవ్వరికీ అవగాహన లేదన్నారు. మెడిగడ్డ వద్ద లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతున్నా ఎందుకు ఎత్తి పోయడంలేదని ఆయన ప్రశ్నించారు. గోదావరి ఆయకట్టుకు నీళ్ళందించే అవకాశం ఉన్నా రైతుల పట్ల ప్రభుత్వం కక్ష్య పూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గోదావరి నీళ్ళు వృధాగా పోనీయకుండా తక్షణమే సాగు, తాగు నీరు అందించాలన్నారు. హామీలు అమలు చేస్తున్నామని డబ్బా కొట్టుకుంటున్న కాంగ్రెస్ ఏ ఒక్క హామీ అమలు చేయడం లేదని ఏద్దైనా చేశారు. ఉచిత బస్సుల సంఖ్యను కుదించారని పేర్కొంటూ మహిళలు శపిస్తున్నారని పేర్కొన్నారు. కరెంటు కోతలు అధికమైనాయని విమర్శించారు. విద్యుత్ అధికారుల పై నెపం పెట్టి కరెంట్ కోతల నుండి తప్పించుకోవాలని చిల్లర ప్రయత్నాలను కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారని ఆరోపించారు.

ప్రజా ఉద్యమాలకు ఊపిరిలూదండి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లా వ్యాప్తంగా ప్రజానీకం ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం పట్ల అధ్యయనం చేసి సీపీఐ అనుబంధ ప్రజా సంఘాల బాధ్యులు ఆయా వర్గాల ప్రజలను సమీకరించి ఉద్యమాల బాట పట్టించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పార్టీ ప్రజాసంఘాల బాధ్యులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయం ధర్మభిక్షం భవన్‌లో జరిగిన పార్టీ సబ్ కమిటీల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయా వర్గ ప్రజలను సమీకరించి ఉద్యమాల బాట పట్టించాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా సీపీఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళధనుంజయ నాయుడు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, మహిళా సభ్యత్వ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, గీత పరివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ కోటయ్య ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లయ్య దొంతగాని సత్యనారాయణ ఏఐవైఎఫ్ బాధ్యులు శ్రీకాంత్, ఫయాజ్ మూరగుండ్ల లక్ష్మయ్య రెమిడాల రాజు దొడ్డ వెంకటయ్య రావుల సత్యం బాదే నరసయ్య ఉప్పతల కోటమ్మ, ఏ లక్ష్మి, అలివేలు, రేగట్టె లింగయ్య అల్లిక లింగయ్య పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లు ఒక వరం

- ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ గొప్పవరంగా మారిందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట నియోజకవర్గంలో సూర్యాపేట మున్సిపాల్టీ, రూరల్ మండలంలో 166 అలాగే చివ్వేంల మండలంలో 92 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సంబంధించిన 258 చెక్కులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, మున్సిపల్ చైర్ పర్సన్ పి అన్నపూర్ణ, వైస్ చైర్ పర్సన్ కిషోర్‌లతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో లబ్ధిదారులకి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైనా సంక్షేమ పథకాలు అర్హులకు అందాలని ఆదిశగా అధికారులు కృషి చేయాలని అన్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళ సంక్షేమానికి అధిక ప్రాధాన్యతని ఇస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని సూర్యాపేట నియోజకవర్గంలో 258 మందికి 2,58,29,928 విలువ గల చెక్కులను లబ్దిదారులకి ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్‌డిఓ వేణు మాధవ్, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: తులం బంగారం ఎప్పుడిస్తారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన



కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కొత్తగా పెళ్లైన వారు తులం బంగారం వస్తుందని ఎంతో ఆశగా ఎదురుచూశారని కానీ వారి ఆశలు ఆశలుగా మిగిలిపోయాయన్నారు. రైతులు నాట్లు వేస్తున్నా నేటికీ రైతు పెట్టుబడి సాయం అందలేదని విమర్శించారు. ఒకె ఇంట్లో ముసలమ్మకి, ముసల్లయ్య ఇద్దరికీ పెన్షన్ ఇస్తానని చెప్పి దాని ఊసే లేదన్నారు. ఈ సందర్భంగా మండలంలో 61 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, ఇద్దరికీ షాది ముబారక్ చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, తహసిల్దార్ మహేందర్ రెడ్డి, ఎంపిడిఓ వెంకటేశ్వర్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, మాజీ ఎంపీపీ నెమ్మది భిక్షం, మాజీ జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య , నాయకులు బిట్టు నాగేశ్వరరావు, నాయకులు జూలకంటి వెంకటరెడ్డి, ఉర్లకొండ రాధాకృష్ణ, చెన్ను శ్రీనివాసరెడ్డి, నెమ్మది నగేష్, భూక్య రవీందర్, మామిడి వెంకన్న రామినేని కృష్ణయ్య మామిడి సుధాకర్, మీసాల లచ్చయ్య, మామిడి వెంకన్న, పేర్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్రబడ్జెట్‌లో ఉపాధిహామీచట్టానికి రూ. 2.70 లక్షల కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ-మోత్కూర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కేంద్రబడ్జెట్‌లో ఉపాధిహామీచట్టానికి రూ.2.70లక్షల కోట్లు కేటాయించాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.మోత్కూర్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత పదెండ్ల పాలనలో మోడీ ప్రభుత్వం, గ్రామీణ పేదల, వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం, ఉపాధి కోసం, ఏ ఒక్క పథకాన్ని కొత్తగా ప్రవేశపెట్టలేదన్నారు.పైగా యూపీఏ-1 ప్రభుత్వం ప్రవేశ పెట్టిన, గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కంకణం కట్టుకుందని ధ్వజమెత్తారు. ప్రతి ఏటా ఉపాధి నిధులలో కోతపెట్టి, కూలీల పొట్టకొట్టిన ఫలితంగా, ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో, రైతులు, వ్యవసాయ కార్మికులు, లోకసభలో మెజార్టీ తగ్గించి, గుణపాఠం చెప్పారన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, గుండు లక్ష్మీ కందుకూరి నర్సింహ, అలివేలు, యాదమ్మ పాల్గొన్నారు.

కక్కిరేణిలో ఉపాధ్యాయులకు ఘనవీడ్కోలు

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు అధ్యక్షతన ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, సైదులు లకు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.నూతన ఉపాధ్యాయులకు ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నిబద్ధత కలిగి ఉండి విద్యాభివృద్ధికి వారు చేసిన విశేషకృషిని గ్రామ పెద్దలు, పాఠశాల యాజమాన్యం సేవలను గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ చిల్లా ప్రభావతి రామకృష్ణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్‌జీ, గ్రామపెద్దలు పిట్ట రాంరెడ్డి, సోమేశ్వరరావు, చిల్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు ప్రద్యుమ్నచారి, భద్రయ్య, రాజన్‌బాబు, శేఖర్‌రెడ్డి, శ్రీనివాసరావు, వేముల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు పట్టించుకునే నాథుడే లేడు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న ప్రత్యేకఅధికారుల పాలనలలో సమస్యలు పెద్దఎత్తున పేరుకుపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వారి ఇబ్బందులను పట్టించుకునే నాథుడే లేడని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం,పెంచికల్‌పహాడ్, బస్వాపురం గ్రామాలలో సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం ఆయా గ్రామాలలోని పంచాయతీకార్యదర్శులకు, ప్రత్యేకఅధికారులకు వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఫిబ్రవరి నుండి సర్పంచ్ పాలన ముగిసి ప్రత్యేకఅధికారుల పాలన వచ్చిన తర్వాత గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎవర్ని అడగాలో అర్థం కాని పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాలలో రోజురోజుకు మురికికాలువలు, వీధిలైట్లు, మంచినీళ్ల సమస్యలు పెరుగుతున్నాయని,వాటిని పరిష్కారం చేయాలని కోరారు.పెంచికల్‌పహాడ్ గ్రామంలో మంచినీళ్ల ఫిల్టర్ రిపేరుకు వచ్చి వారం కావస్తున్నా నేటికీ దానిని బాగు చేయించే పరిస్థితి లేదని దాంతో మంచినీళ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. హనుమాపురం గ్రామంలో లింక్ రోడ్ల సమస్య చాలా పెద్దఎత్తున ఉందన్నారు.అనంతరం తాజ్‌పూర్, కుర్మగూడెం, అనంతరం బస్వాపురం వరకు లింకు రోడ్ల సమస్యలను పరిష్కారం చేయాలి, అక్కడక్కడ దెబ్బతిన్న బీటీరోడ్లను తక్షణం బాగు చేయాలని కోరారు. బస్వాపురం నుండి యాదగిరిగుట్ట వరకు లింకు రోడ్డు కూడా తక్షణమే ఏర్పాటు చేయాలని, బస్వాపురం ఉసిల్లవాగుపై బిడ్జిని నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.భువనగిరి నుండి కృష్ణాపురం పెంచికల్పాడు మీదుగా వెళ్లే ప్రయాణికులకు భువనగిరి ప్రభుత్వ ఐటీఐ దగ్గర అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, మండల కమిటీ సభ్యులు సిలివేరి ఎల్లయ్య, రాసాల వెంకటేశ్, హనుమాపురం సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి మోటె ఎల్లయ్య, బస్వాపురం శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, పెంచికల్‌పహాడ్ శాఖ కార్యదర్శి సుబ్బురు పోచయ్య, నాయకులు ప్రజలు బండి శ్రీను, తెల్జిరి మాణిక్యం, కుసుమ మధు, బాల్ద మల్లయ్య, ఉడుత విష్ణు, మచ్చభాస్కర్, సిల్వేరు జెమ్మయ్య, చిన్నం బాలరాజు, గోపి స్వామి, సిలువేరు జమదగ్ని, చిన్నం సబితా, గోపె సంధ్య, చాట్ల భారతమ్మ, సిలువేరు సత్యలక్ష్మి, నల్ల నవీన్, చిందం నర్సింహ, నరాల కృష్ణ, రాసాల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిలో...

మండలకేంద్రంలో డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

ఆత్మకూర్‌ఎం : మండలకేంద్రంలోని మోత్కూర్ -భువనగిరి ప్రధాన రహదారి నుంచి సబ్ మార్కెట్ వరకు గుంతలతో కూడిన చిన్న రోడ్డు ఉండడంతో పలు సమస్యలపై మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రధాన మెయిన్ రోడ్డు నుంచి సబ్ మార్కెట్ వరకు డబుల్ రోడ్డును ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వేముల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పోరుబాటలో కార్యక్రమంలోభాగంగా సోమవారం మండలకేంద్రంలోని అంగడి (సంత)లో మండలకేంద్రంలో డబుల్‌రోడ్డు నిర్మించాలని పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని ప్రధానరహదారిపై బీటీ రోడ్డు దెబ్బతిని కంకరతేలి, అన్ని గుంతలు ఏర్పడి గుంతలలో నీళ్ల నిలిచిపోవడంతో ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండలకమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణరెడ్డి, గుణబోయినస్వామి, నార్కట్‌పల్లి ఆగయ్య, బట్టు వీరయ్య, మధుసూదన్, ఎం.పుల్లయ్య, టి. అంజయ్య, ఆర్.సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్‌ఎంలో..

సీఐటీయూ శిక్షణా తరగతుల కరపత్రం విడుదల

నవతెలంగాణ-తుర్కపల్లి

ఈనెల 27,28వతేదీల్లో రామన్నపేటలో జరిగే సీఐటీయూ జిల్లా శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం మండలకేంద్రంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బోడ భాగ్య విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, మండల కన్వీనర్ తూటి వెంకటేశం,మండల నాయకులు కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, గడ్డమీది నర్సింహ, గుండెబోయినరాజు,సోమల గణేష్, బేతాళ రాములు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

పార్లమెంట్‌సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ సోమవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు చిలుకమారి గణేష్‌మాదిగ కలెక్టర్ హనుమంతుకె.జెండగేకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా కన్వీనర్ చింతల శంకర్, కొండాపురం శ్రీనివాస్, సిల్వర్ అశోక్, కోట సామ్దాస్ , కాశపాక ఎల్లయ్య , పల్లెర్ల స్వామి, చింతల నరేష్, ఇటుకల ఇస్తారు ఉన్నారు.

జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించకుంటే 29న సమ్మె తప్పదు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి జిల్లా హాస్పిటల్‌లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం రూ.15,600 వేతనం,పెండింగ్‌లో ఉన్న 3 నెలల జీతం వెంటనే చెల్లించాలని,లేనిపక్షంలో ఈనెల 29న పనులు నిలుపుదల చేసి నిరవధిక సమ్మెకు దిగనున్నట్టు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు.సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా అదనపుకలెక్టర్ బెన్ షాలోమ్‌కి, హాస్పిటల్ సూపరింటెండెంట్ చిన్ననాయక్‌కు సమ్మెనోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, శానిటేషన్ కార్మికులు రాచకొండ పుష్ప,జేరిపోతుల కమలమ్మ, ఇస్తారమ్మ, సులోచన, కృష్ణవేణి, లలిత, భారతమ్మ, హేమలత, మహేందర్, విజయలక్ష్మి, రేణుక, ఉమారాణి, అండాలు పాల్గొన్నారు.



మోత్కూర్‌లో బస్‌డిపో, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ హనుమంతు కె.జెండగేకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు 59 కి.మీ. రామన్నపేట,నల్లగొండ, 70 కి.మీ.సూర్యాపేట,100 కి.మీ. దూరంలో హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు.

డీపీఆర్‌ఓ పబ్లిసిటీ అసిస్టెంట్ సంజీవరెడ్డి బదిలీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల నేపథ్యంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో పబ్లిసిటీ అసిస్టెంట్‌గా పని చేస్తున్న తీపిరెడ్డి సంజీవరెడ్డి జనగాం జిల్లాకు బదిలీ అయినందున సోమవారం సాయంత్రం విధుల నుండి రిలీవ్ అయ్యారు.కాగా ఆయన్ను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఆశాలకు ప్రభుత్వమిచ్చిన హామీలను అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ఆశాలకు కనీస వేతనం రూ.18,000 ఫిక్స్ వేతనం ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆశాలతో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆశాలకు నేటికీ ఫిక్స్‌వేతనం లేదని, వెంటనే ఫిక్స్ వేతనాన్ని నిర్ణయించాలని కోరారు.గత సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు 15 రోజులపాటు ఆశలు సమ్మె చేశారని , సమ్మెకాలపు వేతనం కూడా ఇవ్వలేదన్నారు.వారిపై పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.వారికి ప్రమాద బీమా సౌకర్యం, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం అదనపుకలెక్టర్ బెన్‌షాలోమ్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కసగోని లలిత, జిల్లా ఉపాధ్యక్షురాలు రంగసంతోష, జిల్లా కోశాధికారి పుష్ప ,భువనగిరి పీహెచ్‌సీ అధ్యక్షురాలు పల్లెపాటి జ్యోతి, నాయకులు జమున,కల్పన, పావని, సుజాత, హైమావతి,ధనమ్మ పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలందిండంలో సంస్థ ముందు

నవతెలంగాణ-చౌటుప్పల్

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో తమ సంస్థ ముందుందని ది సిటిజన్ కో-ఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్ సంస్థ ఎండి కె వెంకటసుబ్బయ్య అన్నారు.సోమవారం చౌటుప్పల్ లోని ది సిటిజన్ కో-ఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్‌లో ఖాతాదారుల సమా వేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 42 శాఖలతో ఈ ఏడాది మార్చి నాటికి రూ.4వేల కోట్ల వ్యాపారం చేసిందని తెలిపారు.చౌటుప్పల్ శాఖ 16 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. దేశంలో ఈ సంస్థ 78 కోట్ల రూపాయల లాభాలతో ఉందన్నారు. ఈ ఏడాదికి 18శాతం డివిడెండ్ చెల్లించడం, సేవింగ్స్ ఖాతాకు 65శాతం, డిపాజిట్‌పై తొమ్మిదిశాతం వడ్డీ చెల్లిస్తున్నామని తెలిపారు.ఇతర సహకార బ్యాంకులతో పోలిస్తే ఖాతాదారులకు మెరుగైన సేవలందించడంలో తమ సంస్థ ముందువరుసలో ఉందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక మేనేజర్ జె పూర్ణయ్య, సిబ్బంది రాహుల్, కౌషిక్, లక్ష్మణ్, కృష్ణ, పద్మ, ఖాతాదారులు పాల్గొన్నారు.



రిజర్వేషన్లను రద్దు చేయాలనే హక్కు స్మితసబర్వాల్‌కు లేదు

నవతెలంగాణ-రామన్నపేట

వికలాంగులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని ప్రకటించే హక్కు స్మిత సబర్వాల్‌కు ఎక్కడిదని,వికలాంగులను కించపరిచే విదంగా ట్విట్టర్‌లో పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సబర్వాల్‌పై చర్య తీసుకోవాలని ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలోని సుభాష్‌సెంటర్‌లో మండల వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా చెలామణి అవుతూ వికలాంగులకు కేంద్ర ప్రభుత్వ సర్వీస్ లో రిజర్వేషన్స్ అవసరం లేదని ప్రకటించడం ఆమె అహంకార ధోరణికి నిదర్శన మన్నారు. కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయాలని కోర్ట్ తీర్పులు ఉన్నాయనే విషయం తెలియకుండా ఐఏఎస్ ఎలా అయ్యారని ఆయన ప్రశ్నించారు. ప్రతిభ ఎవ్వరి సొత్తు కాదని అంగవైకల్యం కలిగిన అనేక మంది సమాజంలో అద్భుతలు సృష్టిస్తున్న విషయం గుర్తించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బల్గూరి ఆంజనేయులు, మండల కార్యదర్శి గిరి,లింగస్వామి, కూనూరు వెంకటేశం, గట్టు చంద్రయ్య పలశం పరుశరామ్, చంద్రమౌళి, చిందం ఉమాకాంతం, పున్న దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.



రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు రైతు బీమా కోసం ఆగస్టు 5 లోపు దరఖాస్తు చేసుకోవాలని బొమ్మలరామారం మండల వ్యవసాయ అధికారి పద్మ సూచించారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. రైతుబీమాలో నామిని, ఇతర సవరణలకు ఆగస్టు 30 వరకు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: రైతులు ఆగస్టు 05 తేదీ వరకు అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి ఎజాస్‌అలీఖాన్ తెలిపారు.సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.గతంలో బీమా చేసుకున్న రైతులు బీమాలో మార్పులు చేర్పులు,ఆధార్ లో లేదా నామిని చనిపోతే మార్పులు కొరకు మాత్రం చివరి తేది జూలై 30 వరకు సమయం ఉందన్నారు. ఈ అవకాశాన్ని మండల వ్యాప్తంగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని. కోరారు.కొత్త గా పాసుబుక్ వచ్చిన రైతులు మాత్రమే రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

గీతకార్మికుల ప్రమాద ఎక్స్‌గ్రేషియా రూ.10లక్షలకు పెంచాలి



నవతెలంగాణ-రాజపేట

రాష్ట్రంలోని కల్లుగీత వృత్తిలో ప్రమాదాల గురైన మరణాలు సంభవించిన కల్లుగీత కార్మికులకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు పెంచాలని తెలంగాణ కల్లుగీతకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పట్టణంలోని రహదారి బంగ్లాలో ఆసంఘం మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కల్లుగీత కార్మికుల ఎక్స్ గ్రేషియాలను వెంటనే అందించాలని, అదేవిధంగా గీత కార్మికులందరికీ ఉచితంగా సేఫ్టీ మోకులు అందించాలని, కోరారు. ప్రతి గీత కార్మికుడికి 2 లక్షల రూపాయల సబ్సిడీ రుణం అందించాలని. ప్రతి సొసైటీ కి 5 ఎకరాల భూమి ఇవ్వాలని. నందనంలో నీరా ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించాలని. గౌడ యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా ఉపాధ్యక్షుడు నమిలే మహేందర్ గౌడ్, మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య, మాజీ ప్రజాప్రతినిధుల సంఘం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య. మండల నాయకులు సంధిల్ల భాస్కర్ గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, నెమిలె కేదారి గౌడు,. సిల్వర్ బాబ్రాజ్ గౌడ్, భీమగాని గోపాల్, కళ్లెం పాండు, కోరి కొప్పులబాబు, బత్తిని బాలరాజు, బాల సిద్ధులు, పాండవుల ప్రభాకర్, జల్లా సత్యం, బొంగుని నర్సింహ్మ, జిల్లా వెంకటేష్, భిక్షపతి, గుడిసెల వెంకటేష్, రంగ నరేష్, నీల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-రామన్నపేట

ఇటీవల ఎడమ చేయికి శస్త్రచికిత్స చేయించుకొని మండల కేంద్రంలోని ఆయన ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నర్సింహను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు సోమవారం స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు.ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.పరామర్శించిన వారిలో మండల నాయకులు బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంతం, గంగాపురం వెంకటయ్య, పల్లె మల్లేశం, ఏనుతుల రమేష్, జగన్నాథం, కళ్లెం రామచంద్రం ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని ఎస్సై రాఘవేందర్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మండల ప్రజలకు పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ కు, అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేస్తే సహాయాన్ని అందిస్తారని,పోలీసులకి సహకరించాలన్నారు. చెరువులకు, కుంటలకు దూరంగా ఉండాలని. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండరాదని తెలియజేశారు.

స్త్రీలపై వివక్ష,అసమానతలు కొనసాగడంపై పాలకులు సిగ్గుపడాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆధునిక సమాజంలో కూడా స్త్రీలపై నేటికీ అనేక విధాలుగా దాడులు,హింసలు, అఘాత్యాలు,అత్యాచారాలుఅసమానతలు,హత్యల ు జరగడం పాలకులు సిగ్గుపడాలని,పురుషాధిక్య ఆధిపత్య సమాజంలో స్త్రీలు నిత్యం అనేక అవమానాలకు, అన్యాయాలకు గురికావలసిందేనని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సీత అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో సోమవారం సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో పీఓడబ్ల్యూ జిల్లా ఏడవ మహాసభ పీఓడబ్ల్యూ జిల్లా నాయకులు పద్మ, శశిరేఖ,తమ్ముడి మాధవి,కొంగర ప్రమీల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యమంలో అమరులైన వారికి రెండు నిమిషాలు సంతాప సూచకంగా మౌనం పాటించి జోహార్లర్పించారు.మహాసభకు ముందు పీఓడబ్ల్యూ జెండాను కాచారం మాజీ ఎంపీటీసీ ఏనుగుల నర్సమ్మ ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా నాయకులు తమ్మడి ఉమా, బర్మ సుజాత,గడ్డం పద్మ, చిరబోయిన లక్ష్మి, ఏనుగుల బాలమని, పాకాల సరిత, బేజాడి వినోద, కొమ్మిడి లత తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని గ్రామంలో చెందిన మిర్యాల రామకృష్ణ కుటుంబానికి సమిష్టి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్డీసీసీ బ్యాంక్ మేనేజర్ రవీందర్ సోమవారం రూ.5వేల నగదు, 50కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో అప్పం గోయల్, అవనగంటి నాగేష్, కంకల మలేష్, వనం సిద్ధేశ్వర, పగడాల శివగణేష్, మీర్యాల రాజు, జినుక నాగరాజు పాల్గొన్నారు.



'బీర్ల ఐలయ్యను విమర్శించే అర్హత సునీతకు లేదు'

నవతెలంగాణ-రాజపేట

ప్రభుత్వ విప్,బడుగు బలహీనవర్గాల నేత, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని విమర్శించే నైతిక అర్హత మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతకులేదని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఆలేరు ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక సునీత చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమన్నారు. రెండుసార్లు ఆలేరు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే, నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో ఉంచాలని డిమాండ్ చేశారు.మరొకసారి విమర్శించినట్లయితే నీకు తగిన బుద్ధి చెప్తాం ఖబర్దార్ అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్యగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, నెమల కేదార్‌గౌడ్, చిమ్మి సత్యనారాయణ, బాలరాజుగౌడ్, విటల్ నాయక్, బొద్దుల నగేష్‌కుమార్, బొంతసుధాకర్, మోతుపల్లి ప్రవీణ్, బల్ల యాదేశ్, ఇంజ నరేష్, జిల్లా పాండు, శ్రీకాంత్,శ్రావణ్, సుధాకర్, కళ్లెంపాండు, సురేష్ ,సంపత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని వినతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కాంగ్రెస్ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీని అమలు చేయాలని కోరుతూ సోమవారం ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు సుర్వి వెంకటేష్‌గౌడ్,రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలకు అనేక హామీలు ఇచ్చిందన్నారువినతిపత్రం అందజేసిన వారిలో ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శులు గంజి సునీల్,చిలివేరు జంగయ్య, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చాడ అంజయ్య, నేర్లకంటి నాగరాజు, పర్సనబోయిన బుగ్గ రాములు, ఓబీసీ కార్యదర్శి వీరమల్ల వెంకటేష్, బీజేపీ జిల్లా నాయకులు వంగరి రఘు, వీరమల్ల జంగయ్య,గూడూరు ఇంద్రసేనారెడ్డి, బీజేపీ మండలప్రధానకార్యదర్శి బండమీది కిరణ్, మండల ఉపాధ్యక్షుడు కుకుడాల మహేందర్‌రెడ్డి ఉన్నారు.



సంస్థాన్‌నారాయణపురంలో..

రామన్నపేట: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ కామారెడ్డిలో చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రాపోలు నరేష్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ లాల్‌బహదూర్‌కు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, బండ మధుకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్, కార్యదర్శులు బట్టే రమేష్, రావుల నరేష్, సీనియర్ నాయకులు రాపోలు స్వామి, జిల్లా లక్ష్మీనారాయణ, రాపోలు రమేష్, శానకొండ మల్లికార్జున్‌చారి, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

చిట్యాలటౌన్ : వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ 23 శాతం నుండి 42 శాతం పెంచాలని, అర్హత కలిగిన ప్రతి బీసీ కులస్తులకు 42 శాతం ప్రభుత్వ నిర్మాణ పనులలో అవకాశాలు కల్పించాలని, వెనుకబడిన తరగతులలో రిజర్వేషన్లు కలిగిన కులాలకు తగినంత బడ్జెట్ కేటాయించాలని కోరుతూబీజేపీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహసీల్దార్ రాగ్య నాయక్ కు వినతి పత్రం అందజేశారు. అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు చికిలం మెట్ల అశోక్ పెద్ద గోని అంజన్ కుమార్ ,గుంటాజు నాగాచారి ,బోడిగి లక్ష్మయ్య , పాపనివాసుదేవ్, గంజి గోవర్ధన్, అంశాల అనిల్ కుమార్, వెంకటేశం, తొలిసూరి నరసింహ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శ

తుర్కపల్లి : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేసే అభివృద్ధి పనులను చూసి మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత ఓర్వలేక విమర్శించడం సరైన పద్ధతి కాదని కాంగ్రెస్ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ప్రభుత్వ విప్,బడుగు బలహీనవర్గాల నేత, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విమర్శించే నైతిక హక్కు గొంగిడి సునీత కు లేదన్నారు.ప్రజల మన్ననలు పొందుతున్న ప్రభుత్వవిప్‌పై విమర్శలు తగవన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్‌కమిటీ చైర్మెన్ ధనావత్ శంకర్‌నాయక్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అసద్‌బీ, యూత్ నాయకులు బానోత్ వినోద్‌నాయక్,వల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఉపకారవేతనాలు విడుదల చేయాలి

భువనగిరిఅర్బన్ : పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను విడుదల చేయాలని బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్ బాబా డిమాండ్ చేశారు.సోమవారం భువనగిరిపట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద విద్యార్థులతో కలిసి స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, మణికంఠగౌడ్, వట్టెం మధు,నితీష్‌కుమార్, మహేష్,నవీన్,పాల్గొన్నారు.

కదిరి సత్యనారాయణకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఎస్‌టీఓ కార్యాలయం నుండి బదిలీపై వెళ్తున్న సీనియర్ అకౌంటెంట్ ఎండి.ఖదీర్, ఆఫీస్ సబార్డినేట్ సత్యనారాయణను ఆలేరు పట్టణంలో సోమవారం కార్యాలయం వద్ద తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా సంఘం అధ్యక్షుడు కడారు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు, సంఘం బాధ్యులు శాలువాతో సన్మానించి, మిఠాయిలు తినిపించి వారి సేవలను కొనియాడారు. వారికి వీడ్కోలు పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్‌టీఓ కట్ట శ్రీనివాసులు,జిల్లా డీటీఓ కార్యాలయం నుండి విచ్చేసిన ఎస్‌టీఓ ప్రతిమా లక్ష్మణ్, శ్రవణ్‌కుమార్, కార్యాలయ సిబ్బంది జీవన్,సంధ్య సుజాత, శ్రీనివాస్, గుర్నాథ్, సర్వేశ్వర్,శ్రీనివాస్, సంఘం ప్రతినిధులు వి.యాదగిరి, కె.సత్తయ్య పాల్గొన్నారు.

కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-చండూరు



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్న కస్తూరి ఫౌండేషన్ కు అభినందనలు అనిమున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ అన్నారు.. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మెన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో నోట్ బుక్స్ పంపిణీ,బ్యాగ్స్,మహనీయుల చిత్ర పటాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అనంత చంద్రశేఖర్ గౌడ్, కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి, వీరమళ్ల కార్తీక్ గౌడ్, కొప్పు రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోటి కిషన్ ప్రసాద్,మాజీ సర్పంచ్, నల్లగంటి మల్లేశం, గండూరి జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

సార్లూ...జర మమ్మల్ని పట్టించుకోండి

- అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల మొర
- వర్షాకాలం వచ్చిందంటే బాధలు వర్ణనాతీతం

నవతెలంగాణ-భువనగిరి

తల్లిదండ్రులు లేని అనాథలైన పిల్లలు చదువుకునే అవకాశానికి దూరం కాకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వం 2017 సంవత్సరంలో జిల్లాకేంద్రంలోని భువనగిరిలో అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను (యూఆర్ఎస్) ప్రారంభించింది. తల్లిదండ్రులు ఇద్దర్ని కోల్పోయిన వారికి మొదటి ప్రాధాన్యతగా, తల్లి లేదా తండ్రి లేనివారికి రెండవ ప్రాధాన్యతగా, పేదవారికి మూడో ప్రాధాన్యతగా గుర్తించి పిల్లలను అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో చేర్చుకుంటారు.ఆరో తరగతి నుండి ఎనిమిదో తరగతి వరకు సుమారు 100 మంది పిల్లలను బడిలో చేర్చుకొని వారికి వసతి, భోజనం, నాణ్యమైన విద్యను అందించే అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రస్తుతం తాత్కాలిక అద్దె భవనంలో సమస్యలతో కొనసాగుతోంది. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభమై 8 ఏండ్లైనా స్వంత భవనం ఏర్పాటు చేయకపోవడం, పాలకుల, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు అరకొర సౌకర్యాలతో, ఇబ్బందులు పడుతూ విద్యను అభ్యసిస్తున్నారు. సరిపడా తరగతులు, ఆడుకునే ఆటస్థలం, తగినన్ని టాయిలెట్లు లేకున్నా, ఎవరికీ చెప్పుకోలేక, బిక్కుబిక్కుమంటూ విద్యాసంవత్సరాలు పూర్తి చేస్తున్నారు.వర్షాకాలం వచ్చిందంటే చాలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్న కొద్దిపాటి ఖాళీ స్థలంలోనే ఉదయం ప్రేయర్ చేయడం, సాయంత్రం ఆ స్థలంలోనే ఆటలు ఆడుకోవడం, స్టడీ అవర్స్ నిర్వహించుకోవడం జరుగుతుంది. వర్షాకాలం లో ఉతికిన బట్టలు ఆర్ వేసుకోవడానికి స్థలం లేక గదుల్లోనే ఆరేసుకోవడం, భోజనం చేసి గది పక్కనే వాష్ రూంలు, స్నానపుగదులు ఉండడం వల్ల విద్యార్థులు వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులకు గురవుతున్నారు. కొందరు విద్యార్థులు వ్యాదులు నయంకాక ఇండ్లకు వెళుతున్నారు. దీంతో విద్యార్థుల హాజరుశాతం తగ్గుతుంది. చదువులో వెనుకబడి



పోతున్నారు. సమస్యల పద్మవ్యూహం లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు విముక్తి కోసం వెయ్యికండ్లతో ఎదురు చూస్తున్నారు.

వెంటనే సమస్యలు పరిష్కరించాలి

బాలల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నాయకులు- కొడారి వెంకటేశ్

జిల్లా విద్యాశాఖ అధికారులు, కలెక్టర్, భువనగిరి శాసనసభ్యులు వెంటనే భువనగిరిలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించి, విద్యార్థుల సమస్యలు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను అన్ని వసతులు ఉన్న ఇతర భవనంలోకి బదిలీ చేయాలని, తగిన నిధులు మంజూరు చేసి, నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు.

బ్యాంకర్లు రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట



బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. సోమవారం పట్టణంలోని నాగార్జున గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎడిబి బ్యాంకులలో జరుగుతున్న రుణమాఫీ ప్రక్రియను కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. బ్యాంకులో రైతు ఖాతాలో జమవుతున్న రైతు రుణమాఫీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. గ్రామీణ బ్యాంకు నందు కేసారం గ్రామంలో వచ్చిన మేరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రుణమాఫీ రైతు ఖాతాలో ఎంత జమ అయిందో కలెక్టర్ పరిశీలించారు. ఖాతాలో 95,650 రూపాయలు రైతు రుణమాఫీ క్రింద జమ అయినవని రైతు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం ఎస్బిఐ ఎడిబి బ్యాంకును కలెక్టర్ పరిశీలించారు. రైతు రుణమాఫీ వాల్య తండా గ్రామానికి చెందిన ధరావత్ నాగులు 81,057, రుణమాఫీ కింద లోన్ తీసుకోనగా ప్రభుత్వం పూర్తిగా 81,057 రుణమాఫీ చేసిందని నాగులు కలెక్టర్కు వివరించారు. పిల్లలజగ్గు తండా గ్రామానికి చెందిన గుగులోతు సాజి క్రాప్ లోను ద్వారా 94, 148 రూపాయలు తీసుకొనగా రుణమాఫీ కింద ప్రభుత్వం 94,148 రూపాయలు జమ చేసిందని సంతోషంగా కలెక్టర్కు వివరించారు. బ్యాంకర్లు రైతులకు రుణమాఫీ ఆధార్ అనుసంధానం చేసిన ఖాతాలో జమైనది వివరంగా తెలపాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట లీడు బ్యాంకు మేనేజర్ చింతల బాబుజీ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ అధికారి దినకర్, బ్యాంకు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పెద్ద చెరువు తూముకు మరమ్మతులు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-తిరుమలగిరి



మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువు తూముకు సంబంధించిన గేటు శిథిలావస్థకు చేరి పక్కకు పడిపోవడంతో చెరువుకు గండిపడే అవకాశం ఉందని పలువురు రైతులు తెలుపుతూ అధికారులు వెంటనే మరమత్తులు చేయించాలని రైతులు ఇటీవల నవతెలంగాణ పత్రిక ద్వారా అధికారులను కోరారు. నవతెలంగాణ కథనంతో స్పందించిన అధికారులు వెంటనే శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్ చెరువు తూము దగ్గరికి వెళ్లి పాడైపోయిన తూము షట్టర్ తొలగించి, దాని స్థానంలో కొత్త గేటును అమర్చి రైతాంగం నష్టపోకుండా దగ్గరుండి ఇంజనీర్లతో మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశానుసారం మున్సిపాలిటీలోని ఈ పెద్ద చెరువును త్వరలోనే రెండు కోట్ల రూపాయలతో మరమ్మత్తులు చేసి సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఎల్లప్పుడూ రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరు ఎండి ఇబ్రహీం, వార్డు నాయకులు ఉప్పలయ్య, నరసయ్య, లింగయ్య, అవిలయ్య, కొమురయ్య, రాకేష్, లతీఫ్, విజయ్, మోహన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘం కార్యాలయ నిర్మాణానికి మోక్షమెప్పుడో?



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి మోక్షం ఎప్పుడని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఆలేరు పురపాలక సంఘం కార్యాలయ నిర్మాణానపనుల కోసం అప్పటి ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి శంకుస్థాపన చేసి దాదాపు ఏడాదవుతున్నప్పటికీ నిర్మాణపనులు మాత్రం షురూ కాలేదు. నిర్మాణపనులకు టెండర్లు వేయాల్సి ఉంది.పాత గ్రామపంచాయతీ స్థానంలోనే ఆలేరు మున్సిపాలిటీగా ఏర్పడిన నాటి నుండి దాదాపు మూడేండ్ల కాలం పాటు మున్సిపల్ అధికారుల విధులు, కార్యకలాపాలు నిర్వహించారు.వర్షాకాలం వస్తే పూర్తిగా వురుస్తూ ఉండడంతో, ఇబ్బందిగా మారి, మొదట ఆర్అండ్‌బీ కార్యాలయం అనుకున్నప్పటికీ, మున్సిపల్ కార్యాలయాన్ని వెలుగు ఆఫీస్‌లోకి పాలకవర్గం సూచనతో అధికారులు తరలించారు.ఏడాదికాలంలోనే మున్సిపల్ నూతన కార్యాలయ భవనాన్ని నిర్మాణ పనులు పూర్తి చేస్తామని దాదాపు రూ.కోటి వరకు ఎస్టిమేషన్ వేసి పనులు ప్రారంభించే లోపే, అసెంబ్లీ ఎన్నికలు రావడంతో కార్యాలయ నిర్మాణపనులకు ప్రాధాన్యత లేకుండా పోయింది. మున్సిపల్ కార్యాలయము తరలించవద్దని పట్టణ ప్రజలు, రాజకీయపక్షాల నాయకులు ఉద్యమిస్తూ రోడెక్కినప్పుడు కలెక్టర్ ఆదేశాలతో మున్సిపల్ అధికారులకు కార్యాలయాన్ని తరలించక తప్పలేదు. ఆలేరు ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కలగజేసుకొని ఆలేరు మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణపనులకు, పట్టణంలోని వ్యాపార లావాదేవీల కొరకు ఏర్పాటు చేసిన స్థానంలో నూతనంగా సెంటర్లు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. పాలక సంఘ భావన నిర్మాణపనులు టెండర్లు వేయాల్సి ఉందని ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య తెలిపారు.అండర్ ప్రక్రియ పూర్తయినట్టయితే నిర్మాణపనులు జరిగే అవకాశం కనబడుతుంది.

పారెబోయిన గోపయ్య ఆశయాలను సాధించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

పారెబోయిన గోపయ్య ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. సోమవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో గోపయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో గోపయ్య కీలకపాత్ర పోషించారన్నారు. మిర్యాలగూడ డివిజన్లో జిల్లాలో పార్టీ బలోపేతం కు ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. కడు పేదరికంలో ఉన్నప్పటికీ పేద ప్రజల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం అనేక రాజీలేని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. పోలీసుల నిర్బంధాలను ఎదుర్కొని ఉద్యమాలు చేశారని చెప్పారు ఆయన చూపిన మార్గాన్ని కార్యకర్తలు ఆచరించి ఆశయాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు భవాండ్ల పాండు, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు రేమిడల పరశురాములు పోలేబోయిన వరలక్ష్మి, గాదె పద్మ, పగిడోజు రామ్మూర్తి, కోడిరెక్క మల్లయ్య, దేవయ్య, కె. రమేష్, బాషా తదితరులు పాల్గొన్నారు.

నీరా కేఫ్‌లు విరివిగా పెట్టాలి

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులు కొండ వెంకన్న

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రకృతి పానీయం, ఆరోగ్యానికి అవసరమైన నీరాను కేఫ్‌లు రాష్ట్ర ప్రజలం దరికీ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కనగల్ మండల కేంద్రంలోని వేముల నాగయ్య ప్రాంగణంలో మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు సూరిగల యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యానికి ప్రమాదకరమైన లిక్కర్, థమ్స్ అప్, కోకో కోలా లాంటి శీతల పానీయాలు ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చి బడా పారిశ్రామికవేత్తలు కోట్లకు పడగెత్తుతున్నారని అన్నారు.ప్రకృతి పానీయం నీరా, స్వచ్ఛమైన కల్లును అందరికీ అందుబాటులోకి తెచ్చి ప్రభుత్వమే ప్రచారం చేసినట్లయితే ప్రజల ఆరోగ్యం బాగుంటుందన్నారు.. ఆగస్టు 2 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర జిల్లాలో జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండలం ప్రధాన కార్యదర్శి సోమ ముత్యాలు, జినుకుంట్ల లింగస్వామి,బైరు లింగయ్య, కందికంటి సైదులు, సిహెచ్.రమేష్, కొంపల్లి సత్యనారాయణ, నక్కల విజయ్ కుమార్, చింతల సర్వయ్య పాల్గొన్నారు.

చేనేత పవర్ లూమ్ కార్మికులకు బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు కేటాయించాలి

- కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కి వినతి
- గంజి మురళీధర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



చేనేత పవర్‌లూమ్ కార్మికుల వృత్తిరక్షణ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ కోరారు.సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంజి మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాన వృత్తి అయిన వస్త్రోత్పత్తిదారులు సుదీర్ఘకాలంగా చేనేత పరిశ్రమ సంక్షేమంతో పోరాడుతూ అనేక అవస్థలు పడుతున్నదన్నారు. వీరికి ప్రత్యామ్నాయ ఉపాధులు లేక ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత మిత్ర త్రిఫ్ట్ ఫండ్ నేతన్న భీమా, లాంటి పథకాలు అమలుకు నోచుకోక తయారు చేసిన వస్త్రాలు మార్కెట్ లేక కోట్లాది రూపాయల వస్త్రాల నిలువలు గుట్టలుగా పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే బడ్జెట్లో 2వేల కోట్ల రూపాయల రాష్ట్ర బడ్జెట్లో కేటాయించి చేనేత పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవాలని వస్త్రాల నిలువలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,పేదలకు జనతా వస్త్రాల పంపిణీ చేసి చేనేత కార్మికులకు పని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం శివయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు సైదులు, గడ్డం దశరథ, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి గంజి నాగరాజు, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఏల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నేరరహిత సమాజమే ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి

- రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నేరరహిత సమాజమేధ్యేయంగా అధికారులు కృషి చేయాలని రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు అన్నారు. రాచకొండకమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, అదనపు డీసీపీలు,ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్ అధికారులతో ఆయన నేరేడ్‌మెట్‌లోని కమీషనర్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్షాసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ పరిధిలో జరిగే నేరాలను అరికట్టాలని, నేరస్తులను పట్టుకోవడంలో, నేరపరిశోధనలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని, సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని ఆదేశించారు. రాచకొండ పరిధిలోని పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తమ సమస్యలతో స్టేషన్‌కు వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా నడుచుకోవాలని, విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరం చేయాలని, సైకిల్ ద్వారా కూడా పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు తమ పరిధిలో ఉండే స్టేషన్లను క్రమం తప్పకుండా చెక్ చేయాలని, సమర్థవంతంగా పనిచేసే అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు. ప్రమాద విశ్లేషణ, నివారణ బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తం చేసేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో డీసీపీ యాదాద్రి రాజేష్‌చంద్ర, డీసీపీ ఎల్బీనగర్ ప్రవీణ్‌కుమార్, డీసీపీ ఎస్‌బీ కర్నాకర్, డీసీపీ క్రైం అరవింద్‌బాబు, డీసీపీ మహేశ్వరం సునీతారెడ్డి, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషావిశ్వనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకో వాలని తిరుమలగిరి సాగర్ మండలం ఏవో జానకి రాములు సోమవారం ప్రకటనలో తెలిపారు. జూన్ 28 లోపు ధరణిలో రిజిస్ట్రే షన్ అయిన పట్టాదారులు వారి యొక్క పట్టాదారు పాసుపుస్తకం ,ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్సతో పాటు రైతు బీమా దరఖాస్తు ఫారం వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించాలని తెలిపారు ఇతర తప్పులు ఏమైనా ఉంటే ఈ నెల 30 లోపు సరి చేసుకోవాలని తెలిపారు .

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



- ఎస్పీ శరత్ చంద్ర పవర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గ్రీవెన్స్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. సోమవారం పోలీస్ గ్రీవెన్స్ కు సమస్యల పరిష్కారానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల నుండి అర్జీలను స్వీకరించారు. దాదాపు 70 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఫిర్యాదులపై క్షేత్ర స్థాయి లో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

రేపాలలో కేఎల్ వర్ధంతి

మునగాల:మండల పరిధిలోని రేపాల గ్రామంలో సోమవారం గ్రామ వెలుగు నాట్యమండలి వ్యవస్థాపకులు కేఎల్ నర్సింహారావు 21వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వెలుగునాట్య మండలి అధ్యక్ష కార్యదర్శులు మొగిలిచర్ల సత్యనారాయణ, సారిక పెద్దరామయ్య, కేఎల్ ట్రస్ట్ మెమోరియల్ ప్రధాన కార్యదర్శి పందిరి పుల్లారెడ్డి మాట్లాడుతూ నరసింహారావు 1946లో గ్రామ వెలుగు నాట్యమండలిని స్థాపించారని తెలిపారు. ఎంతో మందిని కళాకారులను తయారు చేశారని చెప్పారు. సుమారు 100 నాటక పుస్తకాలు రచించారని గుర్తుచేశారు. ఆయన రచించిన నాటకాల్లో కొడి గట్టిన దీపాలు, కల్పతరువు, కొత్త గుడి, నాటకాలు ఎంతగానో పేరు తెచ్చాయి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ నాటక సమాజాల సమైక్య మండల అధ్యక్షులు పానుగోటి రంగా, కళాకారులు గవిని పెద్ద లక్ష్మీనరసింహం, సొంటె పరుశురాములు, గండు నారాయణ, గండు పరుశరాములు, తోకల సైదులు పాల్గొన్నారు.

పుట్టపాకలో అమరుల ఆత్మీయ సభ



- ఉచిత వైద్య శిబిరం- మెగా రక్తదాన శిబిరం, వర్ధంతి సభ

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామంలో అమరవీరులు మర్రి నర్సిరెడ్డి,సుక్క అబ్బయ్య,నడికుడి శంకరయ్య,బచ్చయ్య లు అమరత్వం చెంది ఈ ఏడాదికి 25 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఆత్మీయ సభ నిర్వహిస్తున్నట్టు సీపీఐ(ఎం) గ్రామ శాఖ నాయకులు దొంతగోని పెద్దులు తెలిపారు. సోమవారం అమరవీరుల జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్‌బుక్‌లు పంపిణీ చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పుట్టపాక అమరవీరుల అప్పటి సహచరులతో ఈ 23 న పుట్టపాకలో ఆత్మీయుల సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రకంగా అమరులతో వారి అనుబంధాన్ని, వాళ్ళతో ఉన్న పోరాట అనుభవాలను, వారు చేసిన త్యాగాలను నెమరు వేసుకుని భవిష్యత్‌లో మరింత స్పూర్తి పొందడానికి దోహద చేసే దిశగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు పేర్కొంది. పుట్టపాక అమరులవీరుల యాదిలో మర్రి నర్సిరెడ్డి స్మారక ట్రస్ట్ సహకారంతో ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెగా రక్తదానశిబిరం, రాష్ట్ర నాయకులతో వర్ధంతి బహిరంగసభ, అమరవీరుల భవనం ప్రాంగణంలో ఉంటుందని పేర్కొంది. ఈ రెండు రోజుల కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరింది.

గుట్కా పట్టివేత

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

రూ.20వేల విలుగల నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు. సోమవారం పోలీసులకు అందిన సమాచారం మేరకు పట్టణంలోని గుండ్ల శీను అనే షాపులో తనిఖీ చేసి రూ.20వేల విలువ గల నిషేధిత గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నకిరేకల్ మున్సిపల్ చైర్మెన్ పై అవిశ్వాసం పెట్టాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్‌పై అవిశ్వాసం పెట్టాలని కోరుతూ వైస్ చైర్మెన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి నేతృత్వంలో 16 మంది కౌన్సిలర్లు సోమవారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన నకిరేకల్ ఎంతో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు ఆశించినప్పటికీ అభివృద్ధిలో మాత్రం చాలా వెనకబడిపోయిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనతోనే అభివృద్ధి జరుగుతుందన్న నమ్మకంతో ప్రస్తుత మున్సిపల్ చైర్మెన్‌పై అవిశ్వాసం పెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య, దైద స్వప్న, కందాల బిక్షంరెడ్డి, వంటేపాక సోమలక్ష్మి, పన్నాల పావని, యాసారపు లక్ష్మి, చౌగోని రజిత, చోగోని రాములమ్మ చౌగోని అఖిల, వెంకన్న పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్క నాటి రక్షించాలి: ఆర్డీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి రక్షించాలని మిర్యాలగూడ ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు కోరారు. శనివారం మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో మేధ ఫౌండేషన్, మెగా డిస్టెన్స్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంధ సంస్థల అధ్వర్యంలో వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్. హరిబాబు, మాజీ సర్పంచ్ ఎం. సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఐఐటీ ఖరగ్‌పూర్‌లో సన్ షైన్ విద్యార్థికి సీటు



చండూరు :ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించి ప్రకటించిన ఐఐటీ జేఈఈ మెయిన్ లో సన్ షైన్ విద్యార్థి కడారి వినయ్ దేశవ్యాప్తంగా 1604వ ర్యాంక్ సాధించి ఐఐటీ ఖరగ్‌పూర్‌లో సీటు సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ కోడి వెంకన్న తెలిపారు. సోమవారం పాఠశాలలో వినయ్‌ని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే ఐఐటీ విద్యను బోధించడం ద్వార ఇటువంటి ఫలితాలను సాధించవచ్చున్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతమైన నెర్మట విద్యార్థి కడారి వినయ్‌ని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, తండ్రి కడారి నర్సింహా మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆగస్టు 5 వరకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవచ్చు

నవతెలంగాణ-పెద్దవూర

రైతులు ఆగస్టు 05 తేదీ వరకు అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని మండల వ్యవసాయాధి కారి సందీప్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొత్తపట్టా దారు రైతులకు జూన్ 28 వరకు, పట్టాబుక్ వచ్చిన రైతులు మాత్రమే రైతు బీమా చేసుకోవాలని తెలిపారు. గతంలో భీమా చేసుకున్న రైతులు బీమా లో మార్పులు చేర్పులు,ఆధార్ లో లేదా నామిని చనిపోతే మార్పులు కోసంమాత్రం చివరి తేది ఈ నెల30 వరకు సమయం ఉందని అన్నారు. కొత్తగా పాసుబుక్ వచ్చిన రైతులు మాత్రమే రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

'రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది'

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణాలు మాఫీ చేయడంతో గుడిబండ రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇర్ల సీతారాంరెడ్డి, అమర నాయని వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇర్ల నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి రఫీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, ఓరుగంటి రామకృష్ణారెడ్డి, కుక్కడపు సైదులుగౌడ్,కుక్కడపు నాగరాజుగౌడ్, ఎండి హసన్ అలీ, ఇర్ల నరోత్తమ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ఇంటి యజమాని పేరుతో ఇంటి పన్ను డిమాండ్ నోటీస్ ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం

నవతెలంగాణ-నలగొండ కలెక్టర్

నలగొండ పట్టణంలో విలీనమైన గ్రామాలకు సంబంధించిన గ్రామ కంఠం భూములలో, ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ఇండ్లకు ఓల్డ్ ఆఫ్ ద ప్రాపర్టీ విధానం రద్దుచేసి ఇంటి యజమాని పేరుతో ఇంటి పన్ను డిమాండ్ నోటీసు ఇప్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం కోరారు. సోమవారం కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో ఇంటి యజమానుల పేరుతో డిమాండ్ నోటీసు ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 2013లో విలీనమైన ఏడు గ్రామాల ప్రజల ఇండ్లు, వివిధ



సందర్భాలలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ఇండ్ల వారు ఆర్థిక ఇబ్బందులతో ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లు అమ్మితే కొన్నవారు మున్సిపాలిటీ ఇంటి నెంబర్ ఇవ్వమని దరఖాస్తు పెట్టుకోగా సరైన డాక్యుమెంట్స్ లేవని హోల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీ అని ఇంటి యజమాని పేరు లేకుండా ఇంటి నెంబరు డిమాండ్ నోటీసు ఇస్తున్నారన్నారు. దీనివలన నివాసం ఉంటున్న ఇంటి యజమాని పేరు లేకపోవడంతో ఎలాంటి ఉపయోగం లేక ఇంటి పన్ను కట్టడానికి ఇంటి యజమాని ముందుకు రావడం లేదని తెలిపారు. మున్సిపల్ ఆదాయం తగ్గుతున్నందున మున్సిపల్ అధికారులు విచారణ చేసి ఇంటి యజమాని పేరు మీద ఇంటి పన్ను డిమాండ్ నోటీసు ఇవ్వాలన్నారు. స్పందించని యెడల ప్రజలందరినీ కదిలించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, పట్టణ కార్యదర్శి ఎండి. సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పట్టణ నాయకులు అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, గాదే నరసింహ, భూతం అరుణ, పోలే సత్యనారాయణ, గంజి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు బట్టలు దుప్పట్లు అందించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డిఓ కార్యాలయాన్ని ముట్టడించారు అనంతరం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్, ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్లో ఉండి చదువుకుంటున్న నిరుపేద కుటుంబా విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడువుస్తున్నా ఇప్పటివరకు నోట్ పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు ఇవ్వకపోవడంతో పేదమధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నల్లగొండలో 46 ఎస్సీ హాస్టల్లో 3200మంది విద్యార్థులు, 18 ప్రీ మెట్రి క్ ఎస్టీ హాస్టల్ 13గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సుమారు 5000మంది విద్యార్థులు, బీసీ సంక్షేమ హాస్టల్స్25 ప్రీమెట్రిక్ హాస్టల్ లో 2200మంది విద్యార్థులు సుమారు 10200 మంది



విద్యార్థులు జిల్లా వ్యాప్తంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి అన్ని సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మూడవత్ జగన్ కుర్ర సైదా నాయక్ పట్టణ కార్యదర్శి న్యూమాన్, దామరచర్ల, వేములపల్లి మండల కార్యదర్శులు ధీరావత్ వీరన్న పుట్ట సంపత్, ప్రసన్న, నాగపుష్ప, మణి,వంశీ, రవి, శ్రీకాంత్ , దత్తు, వేంకటేష్,కావ్య స్పందన, శీరీష, సంధ్య, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తులు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండలంలోని రైతులు వ్యవసాయ శాఖ 7వ విడత రైతు బీమా పథకానికి కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులు, పట్టా పుస్తకం వచ్చి ఇంతకుముందు దరఖాస్తు చేసుకోని రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దివ్య ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుకు చివరి తేదీ ఈ నెల 30 వరకు పట్టాదారు పాసు పుస్తకము లేదా ధరణిలో డిజిటల్ సంతకం అయి ఈ నెల28 తేదీ వరకు వచ్చిన రైతులు మాత్రమే ఈ రైతు బీమాకి అర్హులు. రైతు బీమా చేసుకోవడానికి కావాల్సిన పత్రాలు 1.దరఖాస్తు ఫారం, 2.రైతు ఆధార్ కార్డు, 3.నామిని ఆధార్ కార్డు, 4.రైతు పట్టాదారు పాసుపుస్తకం లేదా ఈ నెల 18 తేదీ వరకు డిజిటల్ సంతకం అయిన ఆన్లైన్ పేపర్. నామిని మైనర్ అయితే అప్పాయింటి మేజర్ అయ్యి 18 సంవత్సరాలు నిండి ఉండాలి. రైతు బీమాకి అర్హులు ఆధార్ కార్డు ప్రకారం 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. బీమా చేసుకునే రైతు నేరుగా వ్యవసాయ విస్తరణ అధికారి దరఖాస్తు ఇవ్వాలని ఇంతకుముందు రైతు భీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా లేదా మీ నామినీని మార్చా లనుకున్న మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కోరారు.

పిడమర్తి యల్లయ్య సంతాపసభ

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

తుమ్మల పెన్పాడు గ్రామంలో సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు పీడమర్తి ఎల్లయ్య సంతాన సభను సోమవారం నిర్వహించారు. ఈ సభకు పిట్టల లింగయ్య అధ్యక్షత వహించారు. ఈ సభలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మాండారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటం నుండి నేటి వరకు జరిగిన అనేక పోరాటాలలో పాల్గొన్నాడని చివరి వరకు విప్లవ రాజకీయాలను వదిలి పెట్టలేదన్నారు. ఈ సభలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులుఅలుగుబెల్లి వెంకటరెడ్డి, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క, పివైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, జర్నలిస్టు నాయిని మల్లయ్య, పిడమర్తి లింగయ్య, అరుణోదయ జిల్లా నాయకులు ఎర్ర ఉమేష్, బొల్లె వెంకన్న, సంఘం వీరయ్య, నాయిని నాగరాజు, సామ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాటాలు చేసే పార్టీ సీపీఐ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల పక్షాన పోరాటాలు చేసే పార్టీ సీపీఐ అని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల నిర్మాణ మహాసభ లో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారన్నారు. దీంతో ఆయా రంగాలలో పనిచేసే లక్షలాది మంది కుటుంబాలు ఉపాధిని కోల్పోయి రోడ్డున పడుతు న్నాయన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి, పేద ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు ఎన్ రామస్వామి, మండల కార్యదర్శి జి వెంకటేశ్వర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వి ఆంజనేయులు, మండల సహాయ కార్యదర్శి శేఖరా చారి, సోమ్లా నాయక్, చరణ్‌రెడ్డి, వెంకటయ్య, పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత నిస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల, వసతిగృహాలను ఆయన సందర్శించి పరిశీలించారు.అన్ని బ్లాకుల్లోని డైనింగ్ హాల్స్, బాత్‌రూమ్స్, తరగతి గదులు, నిద్రించే గదులను పరిశీలించారు. పాఠశాల, కళాశాల, వసతిగృహాల్లోని సమస్యలను విద్యార్థినులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలోని సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి పరిష్కరిస్తామన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని పేద విద్యార్థినుల కోసం 11 ఎకరాల విస్తీర్ణంలో 1983లో బాలికల గురుకుల పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. రాబోయే బడ్జెట్‌లో విద్య, వైద్యంపై ఎక్కువ నిధులు వెచ్చించనున్నట్టు తెలిపారు.హాస్టళ్లలోని పిల్లల స్థితిగతులు, సమస్యలు చూసిన తర్వాత బాధ అనిపించిందన్నారు. నియోజకవర్గంలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. విద్యార్థినులకు ఇచ్చే మెస్ ఛార్జీలను పెంచే విధంగా,



నాణ్యమైన భోజనం అందే విధంగా సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి కృషిచేస్తామన్నారు. అనంతరం అక్కడే బస్సులో ఏర్పాటుచేసిన స్పేస్ ఆన్ వీల్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించి పరిశీలించారు.అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మొక్క నాటి నీరుపోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, చౌటుప్పల్ మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ సరోజని, కౌన్సిలర్లు ఎమ్‌డి.బాబాషరీఫ్, కొయ్యడ సైదులుగౌడ్, బండమీది మల్లేశం, పోలోజు శ్రీధర్‌బాబు, కాంగ్రెస్‌పార్టీ బ్లాక్, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, నాయకులు ఉబ్బు వెంకటయ్య, ఎమ్‌డి.హన్నూబాయి, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, సందగల్ల సతీశ్‌గౌడ్, చింతల సాయిలు, వర్కాల రవి, ఊదరి నర్సింహ, లందగిరి భీమయ్య, చామకూర రాజయ్య పాల్గొన్నారు.

రేషన్ కార్డు నిబంధనను తొలగించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతే



రైతులకు రుణమాఫీ విషయంలో రేషన్ కార్డు నిబంధనలను తొలగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2018 డిసెంబర్ 12 గడువులే కాకుండా రుణమాఫీ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఏకకాలంలో రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత 15 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు జారీ చేయలేదని అన్నారు. రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన రైతులకు రుణమాఫీ అంటే ధరణి పాస్ పుస్తకం కంటే ముందు రాత పహాని నకళ్ళు, పహాని రుణాలు తీసుకున్న రైతులకు వర్తింపకుండపోయే అవకాశం ఉందన్నారు. రెండు దపాలుగా కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ కాకుండా రైతులు ఇంకా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు ఏసు మల్లయ్య సత్యనారాయణ పోతయ్య కృష్ణ తుంపాల స్వరాజ్యం వెలుగు మధు కే లింగయ్య వి మల్సూరు పాల్గొన్నారు.

పాఠశాలపై కేసు నమోదు చేయాలి

- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎస్ఐకి ఫిర్యాదు

నవతెలంగాణ-నలగొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా కేంద్రంలో కృష్ణవేణి పాఠశాల యజమాన్యం పైన చీటింగ్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సోమవారం టూటౌన్ ఎస్ఐ నాగరాజుకు ఫిర్యాదు చేశారు. జిల్లా కేంద్రంలో విద్యానగర్ లో ఉన్న కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ అర్ధాంతరంగా మూసి వేయడానికి ప్రయత్నం చేస్తున్నారని తల్లిదండ్రులు ఆందోళన చేస్తు ఉండగా విద్యార్థి సంఘాలు వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ కృష్ణవేణి పాఠశాల నడిపిస్తే నష్టాలు వస్తున్నాయని పాఠశాలలను మూసివేసే ప్రయత్నాన్ని



యాజమాన్యం మానుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని పాఠశాలలను నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్ గౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ కుంచం కావ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కో కన్వీనర్ స్పందన, జిల్లా ఉపాధ్యక్షులు కొంపెలి రామణ గౌడ్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని వినతి

నవతెలంగాణ- మునుగోడు

సమగ్ర శిక్ష ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తమ ప్రత్యేక క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తమ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఆర్పి ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చందపాక నాగరాజు , జిల్లా మెసెంజర్ ల సంఘం గౌరవ అధ్యక్షులు భీమరాజు సాయిలు , వి.ఇందిర , సీ.హెచ్. ఇందిరమ్మ , బి. మంగమ్మ , ఆర్. అలివేలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత నివ్వాలి

- అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఎలాంటి పెండింగ్ లేకుండా వేగంగా పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్‌షాలోమ్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 59 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో 49 రెవెన్యూ శాఖ, జిల్లా పంచాయతీ శాఖ 2, సాంఘిక సంక్షేమ శాఖ 2, జిల్లా గ్రామీణాభివృద్ధి,పశు సంవర్ధక, విద్యా, మున్సిపాలిటీ, రవాణా, భూగర్భ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.ఈ ప్రజావాణిలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ. కృష్ణన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు జయశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పార్థసింహారెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎం

ఈనెల 28 వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న పట్టాదారు రైతులందరూ రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంఏఓ సుజాత కోరారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో రైతుల నుండి రైతు బీమా కోసం దరఖాస్తులను ఆమె సేకరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ



పట్టాదారు పాసుబుక్ వచ్చి ఇప్పటివరకు రైతు బీమా చేసుకోని రైతులందరు కూడా దరఖాస్తు చేసుకోవాన్నారు.పట్టాదారు పాస్‌బుక్,ఆధార్,నామినీ ఆధార్ కార్డు జీరాక్స్‌లను అప్లికేషన్ ఫారంకు జత చేసి స్వయంగా దరఖాస్తుదారుడే వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మనీషా, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పన్ను మినహాయింపు రూ.10లక్షలకు పెంచాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ఉద్యోగులకు పన్ను మినహాయింపును రూ.10లక్షలకు పెంచాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్ కోరారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల నుండి పన్ను మినహాయింపును పెంచకపోవడంతో ఉద్యోగ,ఉపాధ్యాయులు లక్షల రూపాయలు నష్టపోతున్నారన్నారు. ప్రస్తుత కేంద్ర బడ్జెట్ లోనైన మినహాయింపు పెంచి ఉద్యోగ,ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీను , సైద,లాస్కర్, మక్ల నాయక్,కిషన్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారంఎమ్మెల్యే రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యలపై ఈ నెల 24న జరిగే అసెంబ్లీ సమావేశాలలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రస్తావించి కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన పదివేల వేతనం కోసం బడ్జెట్ కేటాయించే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలనికోరారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా మెనూ చార్జీని



ఒక్కొక్క విద్యార్థికి 25 రూపాయలు చొప్పున పెంచాలని, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, జిల్లా ఉపాధ్యక్షులు యాదమ్మ, జిల్లా నాయకులు దొడ్డి అండాలు, దండా పుష్పలత, చిత్రం ఇంద్రమ్మ, రొయ్య నిర్మల, పోలే నాగమ్మ, కాసర్ల అలివేలు, పంగరెక్క రూతు, కొండ రాములమ్మ, బోప్పని లక్ష్మమ్మ, పందుల ముత్యాలి, బొజ్జ అలివేలు, మహేశ్వరి, మాణిక్యమ్మ, వజ్రమ్మ పాల్గొన్నారు.

'కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి'

నవతెలంగాణ-తుంగతుర్తి

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చేయకుండా కాలయాపన చేయొద్దని కోరుతూ స్థానిక తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీ డిక్లరేషన్ అమలుచేసి చూపుతామని చెప్పి నేటి వరకు అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని, ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారన్నారు. కానీ అవి నేటికి నెరవేరలేదని అన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గడ్డం ఉప్పలయ్య, ఉప్పుల లింగయ్య, రాఫీక్, నాగయ్య, వెంకన్న,కత్తుల నరేష్, పూసపెల్లి శ్రీనివాస్,బొంకూరి నవీన్, లింగస్వామి, మనోజ్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళన-కృష్ణా గోదావరి జలాల సాధన వేదిక ఏర్పాటు

- కన్వీనర్ మాటూరి బాలరాజు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజల సాగు, తాగునీరు, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తున్న మూసీ జలాలను ప్రక్షాళన చేసి కృష్ణా, గోదావరి జలాలను సాధించేందుకు పోరాట వేదికను ఏర్పాటు చేశారు. రాజకీ యాలకతీతంగా ప్రజలు, విద్యావంతులు, మేధావులు, రైతాంగమంతా వేదికలో కలిసి రావాలని



కన్వీనర్ మాటూరి బాలరాజు కోరారు. ఆగస్టు నెలలో పిల్లాయిపల్లికాల్వ, బునాదిగాని కాల్వ, భీమలింగం, ధర్మారెడ్డిపల్లి, ఆసిఫ్‌నహర్ కాల్వల పరిధిలో పెద్ద ఎత్తున సదస్సులు నిర్వహించి ప్రజా పోరాటాన్ని నిర్వహిస్తామన్నారు.

మూసీ ప్రక్షాళన-కృష్ణ, గోదావరి జలాల సాధన వేదిక

గౌరవ అధ్యక్షులు. పిట్టల శ్రీశైలం,కన్వీనర్ మాటూరు బాలరాజు, కో. కన్వీనర్స్ కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, కల్లూరి మల్లేశం,మేక అశోక్‌రెడ్డి, సిర్పంగి స్వామి, దయ్యాల నర్సింహ, కోట రామచంద్రారెడ్డి, రామన్నపేట, బొడ్డుపల్లి వెంకటేశ్, జల్లెల పెంటయ్య, బోయిన ఆనంద్, కందుల హన్మంతు, యండి రషీద్, వలిగొండ మండలం తుర్కపల్లి సురేందర్, కందాడి సత్తిరెడ్డి, పబ్బునారాయణ, కళ్లెం సుదర్శన్‌రెడ్డి, పోచంపల్లి మమడలం,ప్రసాదం విష్ణు, గూడూరుబుచ్చిరెడ్డి, వడ్డేపల్లి యాదగిరి, కల్యారి భిక్షపతి, చౌటుప్పల్ మండలం గంగాదేవి సైదులు, బూరుగు కృష్ణారెడ్డి,పొట్ట శ్రీను, భువనగిరి, ఎదునూరి మల్లేశం,బోల్లేపల్లి కుమార్, జిట్ట అంజిరెడ్డి, బీబీనగర్, మొరిగాడి శ్రీను, మద్దూరి ఐలయ్య,బండారి శ్రవణ్, మోటకొండూర్ మండలం బొలగాని జయరాములు, కాటెపల్లి సుదర్శన్, మోత్కూర్, బొల్లుయాదగిరి,గుండువెంకటనర్సు,పైళ్ల యాదిరెడ్డి,ఆత్మకూర్ మండలం వేములభిక్షం, అడ్డగూడూర్ మండలం బుర్రు అనిల్, గడ్డం వెంకటేష్, ఈర్లపల్లి ముత్యాలు, మామిడి వెంకట్‌రెడ్డి, హమీద్ ,ముఖ్య సలహాదారులు సారంపల్లి మల్లారెడ్డి, ఎండి.జహంగీర్, పి.చిన్నయ్య, బట్టురామచంద్రయ్య, గూడూరుఅంజిరెడ్డి లతో ఏర్పాటు చేశారు.

మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. భువనగిరి పురపాలక సంఘం అత్యవసర కౌన్సిల్ సమావేశం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. సమావేశంలో ఎజెండాలో పొందుపరిచిన మొత్తం 37 అంశాలు చర్చించి అన్ని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు 3.00 కోట్లతో అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేయడం కోసం నిధులు కేటాయించామన్నారు. తై -బజార్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సదరు కాంట్రాక్టర్‌కు వాణిజ్య వ్యాపార వస్తువులు సరఫరా చేయు లారీలు గూడ్స్ వాహనాలు నుండి తై-బజార్ వసూలు చేయకూడదని ప్రభుత్వ జీవో వచ్చినందున ఏడుమాసాల వరకు వసూలు చేసుకునేందుకు మినహాయింపు ఇచ్చామని పేర్కొన్నారు. ఆర్‌బీనగర్‌లో గల కమాన్‌రోడ్డు సమస్య పరిష్కారానికి ల్యాండ్ అక్విజేషన్ చేసేందుకు కౌన్సిల్ తీర్మాణం చేసిందన్నారు. పట్టణంలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని ప్రతిపక్ష కౌన్సిలర్లు నిరసన వ్యక్తం చేశారని తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామంజుల్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పురపాలక శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ కోరారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఏఎన్ఎం, ఆశావర్కర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో దోమల నివారణ చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. దోమల నివారణకు ఫాగింగ్, మురికి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుందన్నారు. అతిసార,



డెంగ్యూ, ఇతర జ్వరాల బారిన ప్రజలు పడితే వెంటనే వైద్య సహాయమందించాలని ఆయన కోరారు. సమావేశంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్లు నిపుణ, సంజయ్, సిహెచ్ఓ ప్రభాకర్, విద్యుత్ ఎఇ వెంకట్రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా టీఎంసి భిక్షయ్య, సిఓ ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

లేఅవుట్ భూమిని రద్దు చేయాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని దుబ్బ తండా, శ్రీనివాస్ నగర్ గ్రామాలకు చెందిన రైతుల భూములలో చేసిన లేఔట్లను తొలగించాలని జంక్ తండా గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ ధనావత్ అరుణ రమేష్ సోమవారం కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. తుంగపాడు రెవెన్యూ పరిధిలో 227 ,230 ,231 ,232 ,233 సర్వే నెంబర్లలో గల 28 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా డిటిసిపి పర్మిషన్ లేకుండా లేఔట్లు చేశారని తెలిపారు.రైతుల పంట కాలువలు ధ్వంసం చేసి రియల్ దందా చేస్తున్నారని వాపోయారు. రైతుల వ్యవసాయానికి ఇబ్బందులు కలిగేలా చేస్తున్నారని వారిపై చర్య తీసుకోవాలని కోరారు.

నేటి నుండి ఆసరా పింఛన్లు పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నేటి నుండ ఈనెల 29 వరకు ఆసరా పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్‌దారులు తపాలా కార్యాలయాలలో సూచించిన తేదీలోగా పింఛన్లు పొందాలని తెలిపారు.